ANDHRA JYOTI, VIJAYAWADA Regd: No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones: 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 15
సంచిక 217

విజయవాడ, ఫిబ్రవరి 9, 1975 ఆదివారం

6 పేజీలు
25 పైసలు

68 సంవత్సరాలుగా దేశ ప్రఖ్యాతి గాంచిన
నారసింహలేహ్యం (రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు)
సొలామిశ్రీ, నపేదామిశ్రీ, రజితము, కుంకుమపువ్వు మొ॥ అనేక వస్తువులుదాయము. అన్నివిధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి, పటుత్వము, మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమమయినది.
220 గ్రా॥ డబ్బా రు. 6-75. పోస్టేజీ అదనము
పి.శివ.అండ్‌కో పెరిదేపు, ప్రకాశం జిల్లా
పెద్ద క్యాట్లాగు వైద్య సలహా ఉచితము. ఏజెన్సీలు ఇవ్వబడును.

ఫోను : { ఆఫీసు : 73488 ఇల్లు : 75533
లక్ష్మీ మోటారు స్టోర్సు
ప్రకాశంరోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2
ఫెర్గూసన్, ఇంటర్‌నేషనల్, ఎస్‌కార్ట్సు, జెటార్, అండాసిడర్ సామానులు సరసమైన ధరలకు అమ్మబడును.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాల సరఫరా పునరుద్ధరణ అవకాశం

ఆందోళన వ్యక్తంచేస్తూ కిసింజర్‌కు చవాన్ లేఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— భారత ఉపఖండానికి సంబంధించి అమెరికా ఆయుధాల సరఫరా విధానంలో ఎటువంటి మార్పు అయినా భారతదేశానికి తీవ్ర ఆందోళనను కలిగిస్తుందని విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేరుగా అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్‌కు తెలియచేసినట్టు తెలుస్తున్నది.

ప్రధాని, రక్షణమంత్రి, అమెరికాలోని భారత రాయబారికూడా లోగడ ఒక ప్రకటనలో ఇదే విధమైన ఆందోళనను వ్యక్తం చేశారు.

ఈవారం ఆరంభంలో శ్రీ చవాన్, డాక్టర్ కిసింజర్‌కు ఒక లేఖ వ్రాస్తూ అమెరికా విధానంలో మార్పు వచ్చిన పక్షంలో సంభవించే పరిణామాలను కిసింజర్ దృష్టికి తీసుకువస్తూ, ఈ చర్య ఉద్రిక్తతకు తోడ్పడగలదని అన్నారు. ప్రస్తుతం సాధారణ సంబంధాల పునరుద్ధరణకు జరుగుతున్న కృషిని ఈ చర్య దెబ్బతీయగలదని కూడా ఆయన పేర్కొన్నారు.

సిమ్లా ఒప్పందానికి అమెరికా ఇచ్చిన మద్దతువల్ల, భారత ఉపఖండంలో ఆయుధాల పోటీని ప్రోత్సహించబోనని అమెరికా ఇచ్చిన హామీలవల్ల భారతదేశం హర్షం వెలిబుచ్చిందన్న విషయాన్ని శ్రీ చవాన్, డాక్టర్ కిసింజర్‌కు గుర్తుచేశారు.

అమెరికా విధానంలో ఎటువంటి మార్పు అయినా, అది అమెరికా పాత విధానాలను పునరుద్ధరించడమే కాగలదని శ్రీ చవాన్ పేర్కొన్నారు. పాకిస్తాన్‌కు ఆయుధాల సప్లయి పునరుద్ధరిస్తే భారత ప్రజలు గట్టిగా నిరసించగలరని ఆయన అన్నారు.

కర్మాగారాత్మక ప్రాంతపడికపై ఇండో-అమెరికన్ సంబంధాలను ఏర్పరచుకోవాలన్న భారతదేశం కృషికూడా ఈ చర్య దెబ్బ తీయగలదని శ్రీ చవాన్ హెచ్చరించారు.

కాంగ్రెసులో భిన్నాభిప్రాయాలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 8—పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాపై ఆంక్షలను ఎత్తివేయాన్న ప్రతిపాదనను ప్రెసిడెంట్ ఫోర్డ్ చురుకుగా పరిశీలిస్తున్నారు. ఆంక్షలను ఎత్తివేసే ఈ ప్రతిపాదనపట్ల కాంగ్రెసులో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. చాలామంది ఈ అంశంపట్ల రటస్థంగా వుంటున్నారు.

కల్తీ రక్కసి గురించి హెచ్చరిస్తూ పోస్టర్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— ఆహార పదార్థాలు, ఔషధాలలో కల్తీ గురించి ప్రజలను హెచ్చరిస్తూ, కుటుంబ నియంత్రణ పండేళ్ళన్ని ప్రజలకు అందిస్తూ పెద్ద పెద్ద పోస్టర్లను రూపొందించాలని ఆరోగ్య శాఖ, పోలీసు శాఖ, మునిసిపల్ అధికారుల సమావేశంలో నిర్ణయించారు. ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కొదాటి రాజమల్లు ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

ప్రతి ఇంటి తలుపుమీద అతికించేందుకు ఆకర్షణీయమైన వివరాలతో స్టిక్కర్లను తయారు చేయాలని కూడా ఈసమావేశం నిర్ణయించింది.

రాష్ట్రంలోని కొన్ని సినిమా థియేటర్లలో కల్తీ వ్యతిరేకత, కుటుంబనియంత్రణ ప్రచారక సాధనాలైన స్లయిడ్లను ప్రదర్శించేట్టు చూడాలని అందుకు సంబంధించిన అధికారులను కోరాలని కూడా ఈ సమావేశం నిర్ణయించింది.

ఈ కార్యక్రమాలను గురించి ప్రజలను విద్యావంతులను చేయడానికి, వాటికాలను ప్రదర్శిస్తారు. ప్రాంతీయ భాషా పత్రికలలో కథలను ప్రచురిస్తారు.

గఫూర్‌ను తొలగించాలని ప్రత్యర్థివర్గం విజ్ఞప్తి

బీహార్ రాజకీయాలు

పాట్నా, ఫిబ్రవరి 8— బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ లెజిస్లేచర్ పార్టీలో మెజారిటీని కోల్పోయారని, వచ్చే 12 వ తేదీనుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ప్రధుల్వానికి నాయకత్వం వహించేస్థితిలో లేరని బీహార్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వంలో మార్పురావాలని కోరేవర్గం పి.సి.సి. అధ్యక్షునికి, రాష్ట్ర గవర్నరు శ్రీ ఆర్. డి. భండారేకి తెలియజేశారు.

శాసనసభ్యుల మనోభావాలను ప్రధానికి, కాంగ్రెసు అధ్యక్షునికి, అధిష్ఠానవర్గంలోని ఇతరులకు తెలియజేయాలని ఈ వర్గంవారు బీహార్ పి.సి.సి. అధ్యక్షులు శ్రీ కేదార్ పాండేకు, మంత్రులు శ్రీ కేదారీపాండే, శ్రీ జగన్నాథ్ మిశ్రాలు కూడా హాజరుకాలేదు. శ్రీ గఫూర్ ప్రసంగం తరువాత శ్రీ ఎల్. ఎన్. మిశ్రా మృతికి సంతాపం తెలుపుతూ కార్యవర్గం తీర్మానం చేసింది ఇతర అంశాలపై తీర్మానాలు లేవు.

శ్రీ గఫూర్‌ను వ్యతిరేక వర్గం శాసనసభ్యులు దాదాపు 150 మంది సమావేశమయి శ్రీ గఫూర్‌ను నాయకత్వం నుంచి తొలగించాలని పి.సి.సి. అధ్యక్షుని, గవర్నరును కోరాలని నిన్న నిర్ణయించారు.

ఆ నిర్ణయాన్ని లెజిస్లేచర్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎదనినుంచి శ్రీ గఫూర్ తొలగించిన శ్రీ శ్రీకాంత్ యూ లేఖద్వారా పి. సి. సి. కి, గవర్నరుకు తెలియజేయాలని 150 మంది కాంగ్రెసు శాసన సభ్యులు అదేశించారు.

పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ కేదారికి వ్రాసిన లేఖ ప్రతిని గవర్నర్‌కు కూడా పంపారు.

ప్రతిష్ఠ దెబ్బతినగలదని కూడా హెచ్చరించారు

గఫూర్ ప్రకటన

బీహార్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నూతన కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ ప్రసంగిస్తూ తాను ప్రధాని ఇందిరా గాంధీ, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బరువా ఆదేశాలను శిరసావహించడానికి సిద్ధంగా వున్నానని, గ్రూపు సమావేశాలు జరపవలసిన అవసరం లేదని అన్నారు.

కొత్త కార్యవర్గంలో 25 మందిలోను వ్యక్తిగత వర్గానికి చెందిన తొమ్మిది మంది మంత్రులు శ్రీ కేదారీపాండే, శ్రీ జగన్నాథ్ మిశ్రాలు కూడా హాజరుకాలేదు.

శ్రీ గఫూర్ ప్రసంగం తరువాత శ్రీ ఎల్. ఎన్. మిశ్రా మృతికి సంతాపం తెలుపుతూ కార్యవర్గం తీర్మానం చేసింది ఇతర అంశాలపై తీర్మానాలు లేవు.

శ్రీ గఫూర్‌ను వ్యతిరేక వర్గం శాసనసభ్యులు దాదాపు 150 మంది సమావేశమయి శ్రీ గఫూర్‌ను నాయకత్వం నుంచి తొలగించాలని పి.సి.సి. అధ్యక్షుని, గవర్నరును కోరాలని నిన్న నిర్ణయించారు.

ఆ నిర్ణయాన్ని లెజిస్లేచర్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎదనినుంచి శ్రీ గఫూర్ తొలగించిన శ్రీ శ్రీకాంత్ యూ లేఖద్వారా పి. సి. సి. కి, గవర్నరుకు తెలియజేయాలని 150 మంది కాంగ్రెసు శాసన సభ్యులు అదేశించారు.

పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ కేదారికి వ్రాసిన లేఖ ప్రతిని గవర్నర్‌కు కూడా పంపారు.

రాష్ట్ర బడ్జెట్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— 1975-76 రాష్ట్ర బడ్జెటు అంచనాలను వచ్చే 15 వ తేదీన రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెడతారు. ఈమేరకు శాసనసభ కార్యక్రమాల సలహా సంఘం నిర్ణయం గైకొన్నది.

పేదబొడ్లపాలెం వ్యవహారంపై న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి కమిషన్ నివేదికను వచ్చే 13 వ తేదీ సాయంత్రం చర్చిస్తారు.

బడ్జెట్‌పై సాధారణ చర్చ వచ్చే 13 వ తేదీ నుంచి ప్రారంభమవుతుంది.

మునిసిపాలిటీల సవరణబిల్లు, వినోద పన్ను, సవరణ బిల్లు, పెక్కు ఇతర బిల్లులను వచ్చే బుధవారం తేదీ నుంచి 14 వ తేదీ వరకు అసెంబ్లీ చర్చిస్తుంది.

తెలుగుజాతి సంస్కృతిని ప్రతిబింబించే కార్యక్రమాలు

ప్రపంచ మహాసభల సందర్భంగా రూపొందించాలని శ్రీ రంగారెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— తెలుగు జాతి చరిత్రను, సంస్కృతిని, కళలను మనదేశంలోనే కాదు ప్రపంచంలో ఇతర దేశాలకు సైతం తెలియజేసే విధంగా ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలను రూపొందించుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఈ రోజు సూచించారు.

ఈ రోజు 1975 సంవత్సరాన్ని తెలుగు సాంస్కృతిక సంవత్సరంగా గుర్తిస్తూ రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఏర్పాటు చేసిన సభకు శ్రీ రంగారెడ్డి అధ్యక్షత వహిస్తూ ఈ సూచన చేశారు.

మహోజ్వలమైన చరిత్ర సంస్కృతి ఉన్న మన తెలుగు జాతికి, దేశంలోను, ఇతర పక్క దేశాలలోను రావలసిన పరిగణన రావడంలేదని. కొత్త రాష్ట్రాల దృష్టిలో ఇంకా మనం మద్రాసీలుగానే పేర్కొనబడడం విచారకరమని ఆర్థిక మంత్రి పేర్కొంటూ. అయా కళలలోని నిష్ణాతులైన కళాకారులు, తమ కళా ప్రదర్శనలలో తెలుగుదనం ఉట్టిపింపజేసే కార్యక్రమాలను రూపొందించి తెలుగు తల్లికి సేవ చేయాలని విజ్ఞప్తి చేశారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావు, దీపాన్ని వెలిగించి. "తెలుగు సాంస్కృతిక సంవత్సరాని"కి ప్రారంభోత్సవంచేశారు.

శ్రీ వావిలాల సూచన

అధికార భాషా కమిషన్ అధ్యక్షులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ ఈ సాంస్కృతిక సంవత్సరంలో. ఇంతవరకు నిఘంటువుల రెక్కని, నిత్య వ్యవహారిక పదజాలాలను కనీసం రెండు లక్షలైనా సేకరించి వ్యవహారిక పదకోశాన్ని సిద్ధంచేయాలని. పదాలను సేకరించినవారికి పదానికి రూపాయి ఇస్తామని ప్రభుత్వం ప్రకటించాలని సూచన చేశారు.

విద్య, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు స్వాగతం చెబుతూ, ప్రపంచ తెలుగు మహాసభలు జరిపే ముందు, ఆ తరువాత రాష్ట్రం విరివిగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేసి, ప్రజలలో సాంస్కృతిక చైతన్యం కలిగించి, తద్వారా భావ సమైక్యత ఏర్పరచాలన్న లక్ష్యం వున్నదని అన్నారు.

వివిధ ప్రాంతాలలో సదస్సులు

ఈ సందర్భంగా మార్చి 7, 8, 9 తేదీలలో అనంతపురంలో వీధి నాటక పదస్సు 14, 15 16 తేదీలలో విజయవాడలో నృత్యోత్సవాలు, 21, 26, 27 తేదీలలో వరంగల్లులో చిత్రకళా ప్రదర్శనలు. 27, 28, 29 తేదీలలో తిరుపతిలో సంగీతోత్సవాలు, కర్నూలులో తెలుగు రచయితల మహాసభలు (తేదీలు నిర్ణయంకాలేదు.) జరపాలని నిశ్చయించినట్టు శ్రీ కృష్ణారావు తెలియజేశారు.

అదేవిధంగా భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న తెలుగువారి సాంస్కృతికోత్సవాలు దక్షిణ భారతానికి—మద్రాసు, ఉత్తర భారతానికి—ఢిల్లీ, తూర్పు భారతానికి—కలకత్తా, పశ్చిమ భారతానికి—బొంబాయిలలో సాంస్కృతికోత్సవాలు జరుపుటకు నిశ్చయించినట్టు మంత్రి తెలియజేశారు.

ప్రపంచ మహాసభల అనంతరం జిల్లా, మండల స్థాయిలలో మూడు రోజులపాటు, గ్రామ స్థాయిలో ఒక రోజు సాంస్కృతిక ఉత్సవాలు జరపాలని నిర్ణయించినట్టు మంత్రి తెలియజేశారు.

తెలుగుజాతికి అభ్యుదయం కలుగాలని కోరుతూ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి శాసనసభ్యుడు శ్రీ సి.వి.కె. రావు, శ్రీ కె. వి. గోపాలస్వామి, డాక్టర్ పి. నారాయణ రెడ్డి, శ్రీ వేమూరి ఆంజనేయశర్మ, శ్రీ బోయి భీమన్న ప్రసంగించారు

తొలుత సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేకాధికారి డాక్టర్ పి.ఎస్.ఆర్. అప్పారావు స్వాగతం చెప్పారు. సంగీత నాటక అకాడమీ ప్రత్యేకాధికారి శ్రీ జె దాపురెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా కుమారి ఉమాభారతి భరతనాట్యం, శ్రీ కోరాడ నరసింహారావు బృందం "భామా కలాపం"లో ఒక ఘట్టం, గోపాల్ రావ్ బృందం జానపద నృత్యాలు ప్రదర్శించారు.

"ఇరాన్" అల్పగ్రహం ఫొటోలు

మాస్కో, ఫిబ్రవరి 8— సౌర గ్రహ కుటుంబంలోహస్యాలు తెలుసుకొనే కృషిలో భాగంగా సోవియెట్ ఖగోళ శాస్త్రజ్ఞులు ఒక అల్పగ్రహం (యాస్టిరాయిడ్)ఫొటోలను తీశారు. ఆ అల్పగ్రహం 82 సంవత్సరాల తరువాత ఇప్పుడు భూమికి అత్యంత సమీపానికి వచ్చింది.

ఆ అల్పగ్రహం పేరు "ఇరాస్" ఆ శాస్త్రజ్ఞులు దాన్ని 70 ఫొటోలు తీసినట్టు టాస్ వార్తా సంస్థ విన్న తెలియజేసింది.

ఈ అల్పగ్రహాన్ని 1898 సంవత్సరంలో కనిపెట్టారు.

దండ్రువి తరువాత భూమికి అతి దగ్గరగా వచ్చే ఖగోళవస్తువు ఇదొక్కటే.

ఆ అల్పగ్రహం వ్యాసం 2 కిలోమీటర్లు మాత్రం వుందని ఆ వార్తా సంస్థ తెలియజేసింది. భూమికి అతి సమీపంలోకి వచ్చినప్పుడు దాని దూరం సుమారు 2.4 కోట్ల కిలోమీటర్లు వుంటుంది.

ఆధునిక పరిశోధన పరికరాల ద్వారా 'ఇరాస్' భౌతిక విశేషాలను కనుగొనవచ్చునని. తద్వారా సౌర వ్యవస్థ పుట్టుక రహస్యం తెలుసుకొనవచ్చునని శాస్త్రవేత్తలు ఆశిస్తున్నట్లు ఆ వార్తాసంస్థ తెలియజేసింది 1898 లో ఒకసారి ఈ అల్పగ్రహం ఎవరూ గమనించకుండా భూమికి దగ్గరగా వచ్చి దాటిపోయినట్టు అంచనా వేస్తున్నారు.

లోకం తీరు

"మీ రచనలు చదువుతుంటే ఇదేదో శ్రీ రచనలాగా లేదని అనుమానంగావుండేది, ఇప్పుడా అనుమానం పోయింది."

ఇరిట్రియా యుద్ధంలో 1200 మంది మృతి

ఇథియోపియన్ వర్గాల వెల్లడి

అడిస్ అబాబా, ఫిబ్రవరి 8— ఇథియోపియా సైనిక దళాలు, గెరిల్లాల నడుమ ఇరిట్రియాలో ఏడు రోజులు జరిగిన యుద్ధంలో కనీసం 1200 మంది మరణించారని ఇథియోపియాకు చెందిన విశ్వసనీయ వర్గాలు నిన్న ఇక్కడ తెలియచేశాయి.

ఉత్తర ప్రాంతానికి స్వాతంత్ర్యం ప్రసాదించే ఉద్దేశ్యం లేనట్టు ఇథియోపియా ప్రభుత్వం ప్రకటించిన కొన్ని గంటలలోనే అస్మారాలో పోరాటం తిరిగి ప్రారంభం అయింది.

మరి రెండు మూడు నెలలవరకు విద్యుత్ సరఫరాలో కష్ట పరిస్థితి

విజయవాడ సభలో శ్రీ ఎన్.తాతారావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 8— రానున్న రెండు మూడునెలలలో రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితి క్లిష్టంగా వుండగలదని, ప్రస్తుతం అమలులోవున్న అంక్షలు, కోత విధానం వర్షాలు ఎడేవరకు కొనసాగగలదని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ శ్రీ నార్ల తాతారావు నేటి ఉదయం ఇక్కడ జరిగిన విద్యుత్‌సిబ్బంది యూనియన్ సమావేశంలో వెల్లడించారు

లోయర్ సీలేరు హైడల్ ప్రాజక్టు పని అయిదు లేక ఆరు నెలలలో పూర్తికాగలదని అన్నారు. కొత్తగూడెం, నాగార్జున సాగర్ హైడల్ ప్రాజక్టు రెండు సంవత్సరాలలో పూర్తికాగలదని, దానితో రాష్ట్రంలో విద్యుత్ కొరత తొలగిపోగలదని ఆయన అన్నారు.

విజయవాడ థర్మల్ ప్రాజెక్టును సంబంధించిన "సివిల్ వర్కులు" లోగడే ప్రారంభమయినాయని, అనుకున్నప్రకారం ప్రాజెక్టు పని పూర్తి కాగలదని ఆయన తెలియచేశారు.

విద్యుచ్ఛక్తి బోర్డు రెండు సూపర్ థర్మల్ పవర్లను కొత్తగూడెం, రామగుండంలో నెలకొల్పాలని ప్రతిపాదన చేసిందని, ఆ ప్రాజెక్టులకు అనుమతి లభించడంతోపాటు నిధులను సమకూరిస్తే మన రాష్ట్రం విద్యుత్ సరఫరాలో దేశంలో ప్రథమ స్థానాన్ని అక్రమించగలదని ఆయన వెల్లడించారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వానికి 48 కోట్లరూపాయలు బుణపడి వున్నదని, వచ్చే సంవత్సరానికి ఆ బుణం మరి ఎనిమిది కోట్ల రూపాయలకు పెరగగలదని అన్నారు.

బోర్డు ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సిబ్బంది దీక్షలో, కార్యదక్షతలో వ్యవహరించాలని అన్నారు. విద్యుచ్ఛక్తి సరఫరాలో జరిగే దొంగతనాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కడు కృషిచేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

విద్యుచ్ఛక్తి దొంగ సరఫరాను అరికట్టితే నాలుగు శాతం ధనాన్ని అధికంగా రాబట్టుకోవచ్చునని. ఆ ఆదాయాన్ని సిబ్బంది కోర్కెలను తీర్చడానికి వినియోగించవచ్చునని అన్నారు

సిబ్బంది సంఘం వినతి పత్రంలో పేర్కొన్న 51 కోర్కెలను ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో నవలీకృతంచేయడం కష్టమని. అయినా సిబ్బంది వ్యక్తిగత ఇబ్బందులను తాము సానుభూతితో పరిశీలించగలమని అన్నారు.

సిబ్బందికి వసతి సౌకర్యాలను కలుగచేయవలసి వున్నదని అన్నారు. అద్దెకు ఇళ్లు దొరకని రామగుండం, కొత్తగూడెం వంటి ప్రదేశాలలో బోర్డు గృహ నిర్మాణానికి పూనుకొనగలదని అన్నారు.

సిబ్బందికి వైద్య సౌకర్యం విషయం ప్రస్తావించి సిబ్బందికి వైద్య సౌకర్యం కొరకు సాలీనా కొంత మొత్తాన్ని కేటాయించడంకన్న కొన్ని ముఖ్యమైన పట్టణాలలో విద్యుత్ బోర్డు తరపున ఆసుపత్రులను నెలకొల్పడం అవసరమని అన్నారు.

విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం నేటి ఉదయం హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగింది. యూనియన్ ప్రచురించిన 'దైరీని' విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ శ్రీ తాతారావు విడుదలచేశారు.

సమావేశానికి విద్యుచ్ఛక్తి శాఖ సివిల్ ఇంజనీరు శ్రీ రామచంద్రరావు అధ్యక్షత వహించారు

తొలుత విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పాపారావు 51 అంశాలు కల వినతి పత్రాన్ని సమర్పించారు. ఉద్యోగుల కుటుంబ సంక్షేమ పథకాలను చేపట్టాలని. కొత్త పోస్టులకు సరుగా ఉద్యోగులను తీసుకునే పద్ధతిని తొలగించి, అనుభవాన్ని గుర్తించినసిబ్బందికి ప్రొమోషన్లు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు

యూనియన్ గౌరవ అధ్యక్షులు డాక్టరు కె. మధుసూదనరావు, మాట్లాడుతూ సిబ్బంది, ఉన్నతోద్యోగులు ఒకే కుటుంబానికి చెందినవారుగా భావించి సిబ్బంది కొర్కెలను తీర్చడానికి ప్రయత్నం చేయాలని అన్నారు.

యూనియన్ అధ్యక్షులు, సిబ్బంది తరపున నార్ల రాతారావుకు పుష్పమాలలు సమర్పించారు. యూనియన్ అధ్యక్షులు శ్రీ యం. ఎ. శేషాద్రి విద్యుత్ బోర్డు చైర్మన్‌కు స్వాగత పత్రాన్ని సమర్పించారు.

అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టు పార్టీ ఎత్తులు

కాంగ్రెసు ఆర్థిక కార్యక్రమంపట్ల ఆ పార్టీకి ఆసక్తిలేదని శ్రీ చంద్రశేఖర్ ఆరోపణ

దొంబాయి, ఫిబ్రవరి 8— కాంగ్రెసు పార్టీ అర్థిక కార్యక్రమాన్ని అమలు ఎర్పడంపట్ల కమ్యూనిస్టు పార్టీకి ఆసక్తి లేదని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ నేడు తీవ్రంగా విమర్శించారు.

బొంబాయి జర్నలిస్టుల సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటూ అలా అన్నారు.

కమ్యూనిస్టులు అధికారంలోకి రావడానికి ప్రయత్నించుచున్నారని ఆయన తిరిగి ఆరోపించారు

కాంగ్రెసుపార్టీని చీల్చడానికి ప్రయత్నించుచున్నారని, అయితే వారు ప్రధమార్థమే పున్నారనికూడా శ్రీ చంద్రశేఖర్ విమర్శించారు.

అధికారంలోకి వచ్చేందుకై కమ్యూనిస్టు పార్టీ చైర్మన్ శ్రీ దాంగే, ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ బహుగుణకు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీకి మధ్యవిచేదాలు చేపడానికి ప్రయత్నించారని కూడా ఆరోపించారు.

అత్యంత జనసంకర్షణమైన ఉత్తర ప్రదేశ్‌లో కిరణ తరహా ఉద్యమం ప్రభుత్వాన్ని ఏర్పర్చడానికి ప్రయత్నం జరిగినట్టు కూడ ఆయన విమర్శించారు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— ప్రపంచంలో నిత్యావసర వస్తువుల ఉత్పత్తి 1974 లో సుమారు 30 లక్షల టన్నులు తగ్గిపోయినట్టు ప్రపంచ ఆహార సంస్థ నివేదికను బట్టి తెలుస్తున్నది.

భూ సంస్కరణల చట్టంమీద సమగ్ర గ్రంథం
శ్రీ అయ్యపురెడ్డి
ఇంగ్లీషులోను, తెలుగులోను రచించిన సమగ్ర వ్యాఖ్యానం
(చట్టం నియమములతో సహా)
దొరకుచోటు:
నవోదయ పబ్లిషర్స్, విజయవాడ, గుంటూరు
బుక్ సెంటర్, విశాఖపట్టణం
నవోదయ ఏజెన్సీస్, రాజమండ్రి
కాలేజి బుక్ స్టాల్, ఏలూరు
శారదా పబ్లికేషన్స్, తెనాలి
శ్రీ రామా స్టూడెంట్స్ ఎంపోరియం, నెల్లూరు
శ్రీనివాస బుక్ డిపో, తిరుపతి
శ్రీవాణి స్టోర్సు, అనంతపురం
హోటల్ రవి ప్రకాశ్, కర్నూలు
చింతలనరసింహులు, పేపర్ స్టాల్, హనుమకొండ, వరంగల్
నవ్య సాహితి ప్రింటర్స్ (ఫోను: 61693)
నారాయణగూడ, హైదరాబాద్
L.A A.

నవలా చిత్రాలకు మహాకవియం!
అందరూ బాగుంది అంటున్నారు!
సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్
పరివర్తన
నిర్మాత-దర్శకుడు
కె. హేమాంబరధరరావు
ఆంధ్ర రచయితల సభలకు విచ్చేసిన రచయితలకు మా అభినందనలు!
పూర్ణాలిజీస్

"వాళ్ళ తప్పుని సరిదిద్దబోయినందుకు, నేరస్థుని నిలదీసినందుకు, అన్యాయాన్ని అరికట్టబోయినందుకు నాకు యీ గొబసుడు వేశారు!"
తనవాళ్ళను బాగు చేసుకోవాలని ఆరాటపడ్డయిల్లాళ్ళి అందరూ కలసి "పిచ్చిది!" అన్నారు...
తప్పక చూడండి!
కె. సుబ్బిరెడ్డి సమర్పించు
నందినీ ఫిలింస్
పంతంటి సంసారం
ఆంధ్ర శ్రీకుమార్ సమర్పించిన
SRIKAR ESKEY

ఆంధ్రప్రదేశ్ ప్రత్తి ఉత్పత్తిదారుల సంఘ కార్యవర్గ సభ్యులు, ఆహ్వానితుల సమావేశం
13-2-75 గురువారం అసెంబ్లీముందు ప్రత్తి రైతులచే గొప్ప ప్రదర్శన
కేంద్ర ప్రభుత్వంనుండి వెలువడుతున్న వివిధ ప్రకటనల దృష్ట్యా ప్రత్తి రైతుల ఇక్కట్ల పరిష్కారమునకై తీసుకొనదగు చర్యల గురించి చర్చించుకొని తగు నిర్ణయములు తీసుకొనుటకుగాను ది. 12-2-75 బుధవారం సాయంత్రం 4 గంటలకు హైదరాబాదు, న్యూ యం. యల్. ఏ. క్వార్టర్సు హాస్టలు హాలునందు సంఘ కార్యవర్గ సభ్యుల సమావేశం ఏర్పాటు చేయబడింది. సదరు సమావేశమునకు గౌ॥ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులను ఆహ్వానించటమైనది.
ప్రత్తి ఉత్పత్తిదారులకు విజ్ఞప్తి
గుత్త వ్యాపారస్తులు ప్రత్తి ధరలు తగ్గించి రైతాంగమును నిలువు దోపిడీ చేయు అక్రమ విధానమునకు వ్యతిరేకముగా పోరాడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములపై వత్తిడితెచ్చి రైతుకు గిట్టుబాటగు కనీస ధర నిర్ణయించునట్లు చేయుటకుగాను ఆందోళన పోరాటము జరుపుటకు ది. 12-2-75 తేదీన హైదరాబాదులో ప్రదేశ్ ప్రత్తి ఉత్పత్తిదారుల సంఘ కార్యవర్గ సమావేశము జరిపి తగు కార్యక్రమము నిర్ణయించనున్నది. ఈ సందర్భంగా ది. 13-2-75 న ఉదయం 9-00 గంటలకు అసెంబ్లీ వద్దకు ప్రత్తి ఉత్పత్తిదారుల ప్రతినిధులు రాష్ట్ర సంఘ నాయకత్వాన రాయబారం వెళ్ళుటకు నిర్ణయింపబడినది. ప్రదర్శనలో ప్రత్తి రైతులు పాల్గొనుటకు వీలుగా, టూరిస్టు బస్సులు ఏర్పాటు చేయబడినవి. హైదరాబాదులో చారిత్రక స్థలములు చూపబడును. రాను, పోను మామూలు బస్సు రు. 22|- లగ్జరీ బస్ రు. 27|- ఈ రాయబారములో ప్రత్తి ఉత్పత్తిదారుల ప్రతినిధులు ప్రతి గ్రామం నుండి పాల్గొని జయప్రదం చేయగోరుతున్నాం.
ఇట్లు,
పొదిలె అప్పారావు,
ప్రెసిడెంట్.
ప్రదేశ్ ప్రత్తి ఉత్పత్తిదారుల సంఘం.
కొత్తపేట.
గుంటూరు-1.
ఫోన్ : 22719.

నక్సలైట్ల అణచివేతకు ప్రభుత్వం చర్యలు

పశ్చిమ గోదావరిజిల్లా ఏజెన్సీ ప్రాంతానికి ఆరు ప్లాటూన్ల సాయుధ పోలీసుల తరలింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 8— ఏజెన్సీ ప్రాంతాలలో నక్సలైట్లను అణచివేయడానికి పశ్చిమ గోదావరి జిల్లాను కాకినాడ నుంచి ఆరు ప్లాటూన్ల ప్రత్యేక సాయుధ పోలీసులను ఈ వారంలో పంపించినట్టు విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది

ఆ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలలో నక్సలైట్ల కార్యక్రమాలు తిరిగి ప్రారంభమైనట్టు వార్తలు వచ్చిన ఫలితంగా ఈచర్య తీసుకొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం తాలూకాలో ఒక పెద్ద కంట్రాక్టరుకు చెందిన ఒక లారీని నక్సలైట్లు ఇటీవల తగులబెట్టిన విషయం పాఠకులకు తెలిసిందే.

ఈ ఆరు ప్లాటూన్లు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ ప్రత్యక్ష పర్యవేక్షణ కింద పని చేస్తాయి.

1975 ఫిబ్రవరి 9 ఆదివారం	1975 ఫిబ్రవరి 10 సోమవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర పుష్య బ॥ చతుర్దశి: పూర్తి	శ్రీ ఆనంద నామ సంవత్సర పుష్య బ॥ చతుర్దశి: ఉ॥ 7-18 శ్రావణం: రా॥ 11-36
ఉత్తరాషాఢ: రా॥ 9-18	
వర్జ్యం: రా॥ 1-41 నుంచి 3-25 వరకు	వర్జ్యం: తె॥ 4-1 నుంచి 5-47 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

స్త్రీల రచనలు

క్రీ॥దటి శతాబ్దిలో మేరీ యాన్ ఇవాన్స్ అనే ఇంగ్లీషు రచయిత్రి తన పేరుతో వ్రాయడానికి జంకి, జార్జ్ ఇలియట్ అనే మగపేరుతో నవలలు వ్రాసింది. ఒక ఫ్రెంచి రచయిత్రి జార్జ్ శాండ్ అనే మారుపేరుతో ప్రసిద్ధికెక్కింది.

పురుషులవలె స్త్రీలు ఉన్నత స్థాయి రచనలు చేయలేరని అపప్రథ వుండేది కాబోలు. ఎమిలీ బ్రాంటే "వుదరింగ్ హైట్స్" అనే గొప్ప నవల వ్రాసి ప్రచురించినప్పుడు అది ఎవరో మగవాడు వ్రాసినదై వుండాలని కొందరు విమర్శకులు భావించారట.

ఈనాడు కనీసం తెలుగునాట పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నమైనది. కథల, నవలల రచనలో స్త్రీలది పురుషులతో సమాన స్థానం. పెక్కు సందర్భాలలో వారిది పైచేయి కూడా. వారి రచనలకుగల ప్రచారం అపారం.

ఇంతేకాదు తమ రచనలకు ప్రజాదరం క్రమంగా తగ్గిపోతున్నదని పురుషులు అసూయపడేటంతగా స్త్రీల రచనలపట్ల వ్యామోహం పెరుగుతున్నది. స్త్రీ పేరుతో వ్రాసి ప్రజాదరం సంపాదించుకొనాలని తాపత్రయపడే రచయితలు కూడా వున్నారు

ఇది స్త్రీల సామాజిక, సాంస్కృతిక పరిస్థితిలో పురోగతికి నిస్సందేహంగా తార్కాణం ఒకప్పుడు తెలుగు నాట స్త్రీలకు విద్యాభ్యాసం కూడా నిషిద్ధం. ఈ నాటి స్త్రీలు తాము చదువుకొనడమేకాదు, తమ రచనలను అసంఖ్యాక పాఠకులచేత చదివిస్తున్నారు.

స్త్రీలు సాహిత్యరంగంలో పెద్దయెత్తున ప్రవేశించిన తర్వాత సాహిత్యస్థాయి పడిపోయిందని ఒక గగ్గోలు వున్నది. స్త్రీలు ఎక్కువగా సాంసారిక కథలను, కుటుంబ సమస్యా కథలను వ్రాస్తున్నారని ఒక విమర్శ వున్నది. ఇది చాల వరకు అసూయతో, అసహనంతో కూడిన అభిప్రాయంగానే కనిపిస్తుంది. కథలకు, నవలలకు సంబంధించినంత వరకు ఇతివృత్త వైవిధ్యంలో రచయిత్రులకంటె రచయితలను గురించి చెప్పుకోవలసింది విశేషంగా లేదు. అయితే, ప్రేమ కథలు, కాకపోతే విప్లవ కథలు. నిజానికి ఇతివృత్తంకంటె ఇతివృత్త నిర్వహణ ప్రధానం. ఇంగ్లీషు సాహిత్యంలో ఒక విశిష్ట స్థానాన్ని పొందిన జేన్ ఆస్టెన్ సాధారణ మధ్యతరగతి వ్యక్తుల, కుటుంబాల సాదా జీవితాల నుంచి ఇతివృత్తాలను ఎన్నుకున్నది. ఆమె నవలను "నావెల్స్ ఆఫ్ మ్యానర్స్"గా పరిగణించినా, వాటి విశిష్టత వాటిదే.

కాని, ఒకటి నిజమనేమో ననిపిస్తుంది. మన రచయిత్రులు కొన్ని సాహిత్య ప్రక్రియలకు దూరంగా వుంటున్నారు. కథలు వ్రాస్తున్నారు, నవలలు వ్రాస్తున్నారు. కాని, కవిత్వం జోలికి వారు పోవడంలేదు. నాటక రచనా ప్రక్రియను అసలే స్పృశించడంలేదు. ఈనాటు కవిత్వంపట్ల ప్రజలకు పెద్దగా మోజులేదు. నాటకాలు చలన చిత్రాలతో పోటీపడలేక పోతున్నాయి. మరి, స్త్రీలు కథలకు, నవలలకు విశేషప్రచారం తెచ్చినట్లుగానే, కవితారంగంలో, నాటక రచనారంగంలో కూడా ప్రవేశించి వాటినికూడా ఆబాలగోపాలం ఆదరించే విధంగా చేయడానికి ఎందుకు ప్రయత్నించరాదు ?

ఏమైనా, స్త్రీల రచనలను విమర్శించడానికి ముందు మన మొత్తం సాహిత్యస్థాయిని కూడా దృష్టిలో పెట్టుకోవాలి. తెలుగు సాహిత్యంలో అంతర్భాగమే స్త్రీల సృజనాత్మక రచనలు. వాటిని విడిగా చూడడం, పురుషుల రచనా స్థాయి కంటె స్త్రీల రచనా స్థాయి తక్కువని ఈసడించడం తగదు. మొత్తం సాహిత్యస్థాయి ఎదిగినప్పుడు స్త్రీల రచనలలో కూడా ఇప్పటికంటె వైవిధ్యం, వైశిష్ట్యం విధిగా కానవస్తాయి. ప్రస్తుతానికి మాత్రం ప్రజలలో పఠనాసక్తి విశేషంగా పెరగడానికి తోహదం చేసినవారుగా రచయిత్రులను అభినందించాలి.

లెజిస్లేచర్ పార్టీ విశ్వాస ప్రకటనకై గఫూర్‌పై వత్తిడి

ప్రధాన మంత్రికి, శ్రీ బారువాకు బీహార్ కాంగ్రెస్ ప్రత్యర్థి వర్గం విజ్ఞప్తి

పాట్నా, ఫిబ్రవరి 7— బీహార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సంక్షోభానికి దారితీస్తున్న సూచనలు కానవస్తున్నాయి. లెజిస్లేచర్ పార్టీలో తమకు మెజారిటీవుందని శ్రీ గఫూర్ మద్దతుదారులు ప్రకటిస్తుండగా, ఈ నెల 11 వ తేదీలోగా ఆయన తన మెజారిటీని రుజువుచేసుకోవాలని, లేకుంటే తాము బడ్జెట్ సమావేశాలు బహిష్కరింతగలమని శ్రీ గఫూర్ వ్యతిరేకవర్గంవారు బెదిరిస్తున్నారు.

ఇరిగేషన్ మంత్రి శ్రీ జగన్నాథ్‌మిశ్రా రెవిన్యూ మంత్రి శ్రీ కేదారీ పాండేల నాయకత్వానగల గఫూర్ వ్యతిరేక వర్గాలు నేడిక్కడ మాజీ మంత్రి శ్రీ శంకరదయాళ్ సింగ్ ఇంటిలో సమావేశం జరిపారు. సమావేశానికి వందమంది లెజిస్లేటర్లు హాజరయ్యారు

శ్రీ గఫూర్ ఈ నెల 11 వ తేదీలోగా లెజిస్లేచర్ పార్టీ విశ్వాసం కోరాలని, లేదా ఫిబ్రవరి 12 నుంచి జరిగే బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేయాలని శ్రీ గఫూర్‌ను అడేశించవలసిందిగా వారు ప్రధానికి కాంగ్రెస్ అధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు.

లెజిస్లేచర్ పార్టీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు శ్రీ గఫూర్ పునర్నిర్మించడం రాజ్యాంగ వ్యతిరేకమైన, ఏకపక్ష చర్య అని వారు అభివర్ణించారు. ఈ నిర్ణయాన్ని తాము అంగీకరించబోమన్నారు.

నేటి ఉదయమే ఢిల్లీ నుంచి ఇక్కడికు తిరిగి వచ్చిన పి సి సి. అధ్యక్షుడు శ్రీ సీతారాం కేసరి, తాజా పరిణామాలను టెలిఫోన్ ద్వారా అధిష్ఠానవర్గానికి తెలియచేసినట్లు అభిజ్ఞవర్గాలు పేర్కొన్నాయి.

"తెలుగు జాతి చరిత్రలో చరిత్రాత్మకమైన సంవత్సరం"

ప్రపంచ మహాసభల సందర్భంగా ముఖ్యమంత్రి సందేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 7— త్వరలో ఇక్కడ జరుగనున్న ప్రపంచ తెలుగు మహాసభలలో విదేశాలలో వుంటున్న తెలుగువారు పాల్గొనడం, జాతి చరిత్రలో ఈ ఏడాది చరిత్రాత్మకం కాగలదని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడిక్కడ ఉద్ఘాటించారు.

తెలుగుజాతి చరిత్రలో ప్రపంచ తెలుగు మహాసభలు మరువలేని అధ్యాయం కాగలవని ఆర్థిక, సమాచార శాఖ మంత్రి శ్రీ పి రంగారెడ్డి తమ సందేశంలో పేర్కొన్నారు.

తెలుగుజాతికి గర్వకారణం కాగల విధంగా భవిష్యత్‌ను రూపొందించుకోడానికి ఈ మహాసభలు అరుదైన అవకాశాన్ని తీర్చిస్తాయని విద్యా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు తమ సందేశంలో అన్నారు.

గత వైభవంతో గర్వపడితే చాలదు— వర్తమాన సంస్కృతిని గత వైభవంతో గలపాలి" అని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్యపై రౌండ్ టేబిల్ సమావేశం

అవామీ కార్యాచరణ సంఘం కేంద్రానికి విజ్ఞాపన

శ్రీనగర్, ఫిబ్రవరి 7— కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనే నిమిత్తం భారత, పాకిస్తాన్ కాశ్మీర్ వాసుల మధ్య రౌండ్ టేబుల్ సమావేశం జరపాలని అవామి కార్యాచరణ సంఘం నాయకుడు జర్ వాడి మౌల్వీ ఫరూకీ నేడు సూచించారు.

కాశ్మీర్ ప్రజలు ముఖ్యంగా యువకులు తమను పస్తరించడం జరిగిందని, లేదా తమ న్యాయమైన హక్కులను నిరాకరించడం జరిగిందని భావించడానికి ఆస్కారం కల్గించకుండా అబ్దుల్లాతో రహస్యంగా కుదుర్చుకొనినట్టు చెప్పబడుతున్న ఒప్పందాన్ని అపు చేయవలసిందని ప్రధానికి. ప్లెబిసైట్ ఫ్రంట్‌కు. పి. సి పి. కి విజ్ఞప్తి చేస్తూ తీర్మానం ఆమోదించింది.

శ్రీ కాశిన బసవరాజు మృతి

విజయవాడ, ఫిబ్రవరి 8— ప్రముఖ కాంగ్రెసువాది, చేనేత కార్మిక నాయకుడు శ్రీ కాశిన బసవరాజు శ్రీకాకుళంజిల్లాలోని నరసన్నపేట గ్రామంలో నేడు మృతి చెందారు. ఆయన వయస్సు 70 సంవత్సరాలు.

ఆంధ్ర చేనేత సహకార సంస్థకు ఆయన అధ్యక్షులు. గుంతకల్లులోని ఆంధ్ర కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్‌లిమిటెడ్ అధ్యక్షులు. స్వాతంత్ర్యయోధులు.

ఆయనకు భార్య, ఆయిదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

మద్రాసు, ఫిబ్రవరి 8— భారతీయ లిక్‌దళో లేదా మరొక కమ్యూనిస్టేతర పక్షంలో ప్రస్తుతం భారతీయ జనసంఘం విలీనం కాగల అవకాశాలు లేవని పార్టీ నిర్మాణ కార్యదర్శి శ్రీ కె. భారతే స్పష్టం చేశారు.

కర్ణాటకలో నవనిర్మాణ క్రాంతి

బీహార్ తరహా ఉద్యమం నిర్వహణకు ఏర్పాటు

బెంగుళూరు, ఫిబ్రవరి 7— బిహార్‌లో జయప్రకాశ్ నారాయణ్ ప్రారంభించిన ఉద్యమం లక్ష్యాలకు ఇంచుమించుగా అవే లక్ష్యాలుగల నవనిర్మాణ క్రాంతి అనే నూతన సంస్థ ఏర్పడింది. ఆ సంస్థ లాంఛన పూర్వకంగా ఈ నెల 16 వ తేదీన ఇక్కడ ఆవిర్భవిస్తుంది.

ఈ విషయాన్ని పూర్వపు మైసూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కడిదల్ మంజప్ప నేడిక్కడ విలేకరులు సమావేశంలో ప్రకటించారు.

దేశంలో ఏర్పడిన ఆర్థిక, నైతిక సంక్షోభాన్ని ఎదుర్కొనడమే నవ నిర్మాణ క్రాంతి లక్ష్యమని ఆయన అన్నారు.

అవినీతికి వ్యతిరేకంగా ప్రజలలో జాగృతి కల్పించడం ఈ సంస్థ ఆదర్శమని. యువకులు, విద్యార్థులకు సంస్థలో స్థానం వుంటుందని ఆయన వివరించారు

తాలూకాస్థాయిలో కమిటీలు ఏర్పడుతాయని ఆనినీతిపరులైన రాజకీయనాయకులు, అవినీతిపరులైన గృహాలు ఎదుట సత్యాగ్రహాలు జరుగుతాయని శ్రీ మంజప్ప తెలియజేశారు.

బీహార్ ఉద్యమంలో ఆర్.ఎస్.ఎస్. పాత్ర

శ్రీ బాలసాహెబ్ దేవరాస్ ఖండన

త్రిచూర్, ఫిబ్రవరి 7— బీహార్ ఉద్యమం వెనుక తమ సంస్థ వున్నదన్న విషయాన్ని ఆర్ ఎస్. ఎస్. అధిపతి శ్రీ బాల సాహెబ్ దేవరాస్ నేడు ఖండించారు.

ఆయన ఇక్కడ పత్రికల వారితో ఆర్.ఎస్ ఎస్, వర్కింగ్ కమిటీ బీహార్ సమస్యను ఎన్నడూ చర్చించలేదని, ఉద్యమంలో చేరవలసిందిగా కార్యకర్తలను ప్రోత్సహించలేదని పేర్కొన్నారు. అయితే కొందరు ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తలు సొంత స్థాయిలో బిహార్ ఉద్యమంలో పాల్గొంటున్నట్లు ఆయన అంగీకరించారు.

బిహార్ ఉద్యమానికి ప్రధాన కారణం ప్రజల అసంతృప్తేనని, శ్రీ జయప్రకాశ్ వంటి ప్రముఖ నాయకుడు ఉద్యమానికి నాయకత్వం వహించడం వల్ల అది ప్రజా ఉద్యమంగా మారిందని అన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధి బీహార్ మంత్రి వర్గాన్ని తొలగించి, అసెంబ్లీని రద్దుచేసి వుండవలసిందన్న అభిప్రాయాన్ని శ్రీ దేవరాస్ వ్యక్తం చేశారు.

కాశ్మీర్‌లో షేక్ అబ్దుల్లాతో చర్చలు జరిపినట్లుగానే ప్రతిపక్ష నాయకులతోను శ్రీ జయప్రకాశ్ తోను ప్రధాని చర్చలు జరపకపోవడానికి కారణం లేదన్నారు.

షేక్ అబ్దుల్లాకు తిరిగి అధికారం ఇవ్వడానికి సంబంధించిన ఒప్పందం గురించి ఆయన ప్రస్తావిస్తూ అది మంచిది కాదన్నారు.

శ్రీ రాజేశ్వరరావుకు బ్రెజ్నెవ్ అభినందన

మాస్కో, ఫిబ్రవరి 8— భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీ ఎస్. ఎ డాంగే, శ్రీ చండ్ర రాజేశ్వరరావు తిరిగి ఎన్నికైనందుకు సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ అధినేత శ్రీ లియొనిడ్ బ్రెజ్నెవ్ నేడు అభినందించినట్టు టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

ఆయన ఒకసందేశం పంపుతూ, కార్మిక వర్గ ప్రయోజనాలకోసం, శాంతి, ప్రజా స్వామ్యం, సాంఘిక పురోగతి కోసం, సామ్రాజ్యవాదం, మత వాదాలపై జరిగే పోరాటాలలో శ్రీ డాంగే, శ్రీ రాజేశ్వరరావు, తాజా విజయాలు సాధించాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో పండ్లు నిల్వచేయడంలో ఉచితంగా శిక్షణ

హైదరాబాద్, ఫిబ్రవరి 8— హైదరాబాద్‌లోని యూనివర్సిటీ రోడ్డు 2-2-2 అడ్రసులోగల ఫలాల నిల్వ పరిశోధనా కేంద్రంలో రెండు వారాలపాటు ఉచితంగా పండ్లను నిల్వచేయడంలో శిక్షణ గరపుతారు.

పరిశోధనా కేంద్రం నిర్వహించే తరగతులలో 80 శాతం క్లాసులకు హాజరయ్యే వారికి సర్టిఫికెట్స్ ఇవ్వగలమని అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

నామ మాత్రపు ఛార్జీలపై ఎండ్లు కూరగాయలను నిల్వచేసుకొనడానికి ఈ కేంద్రం ప్రజలకు వీలుకల్పిస్తుంది.

కలుపు మొక్కలవల్ల భూసారం క్షీణత

హైదరాబాద్, ఫిబ్రవరి 7— మట్టిలోని పోషక పదార్థాలలో 30 నుంచి 40 శాతం వరకు కలుపు మొక్కల వల్ల హరించి పోతున్నాయని సెంట్రల్ ప్లాంట్ ప్రొటెక్షన్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు డాక్టరు నరులా నేడిక్కడ చెప్పారు.

కలుపు మొక్కల నివారణపై ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ప్రాంతీయ సదస్సులో ఆయన ప్రసంగిస్తూ. దేశంలో ఆహారోత్పత్తి పెంచడానికి కలుపు మొక్కలు, చీడ, క్రిములవల్ల ఎర్పడే నష్టాన్ని తప్పించుకోవడమే మార్గమని ఆయన అన్నారు.

పాక్‌కు ఆయుధ సరఫరా

రెండు,మూడు వారాలలో నిర్ణయించనున్నట్టు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 8— రెండు దేశాల మధ్యకల సన్నిహిత సంబంధాలను పటిష్ఠం చేసుకోవడానికి అమెరికన్ అధ్యక్షుడు జెరాల్డ్ ఫోర్డ్, పాకిస్తాన్ ప్రధాన మంత్రి జుల్ఫికర్ అలీ భుట్టో అంగీకరించారు. అయితే పాకిస్తాన్, ఇండియాలకు ఆయుధ సహాయంపై వున్న నిషేధాన్ని తొలగించే ప్రతిపాదన ఏదీలేదు

శ్రీ భుట్టో వాషింగ్టన్ నుంచి బయలుదేరి వెళ్ళిన అనంతరం విడుదలయిన సంయుక్త ప్రకటనలో, ఆయా ప్రాంతాల రక్షణ, ప్రపంచ శాంతికి తమ ప్రభుత్వాలు కట్టుబడివున్న దృష్ట్యా, రెండు దేశాల భద్రత సమస్యలపై ఇరువురు నాయకులు చర్చించినట్టు మాత్రం పేర్కొన్నారు

ప్రెసిడెంట్ ఫోర్డ్, ఆయుధ సహాయంపై నిషేధాన్ని తొలగించే సమస్యను చురుకుగా పరిశీలిస్తున్నట్లు అంతకుముందు వైట్‌హౌస్ ప్రకటించివున్నది. ఈ సమస్యపై రెండు, మూడు వారాలలో ఒక నిర్ణయం గైకొనడం జరుగుతుందని విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు

శాంతికొసం ఆహారం సరఫరా ఎదకం కింద పాకిస్తాన్‌కు 300000 టన్నుల గోధుమలు ఇవ్వడానికి అమెరికా అంగీకరించినట్టు సయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. జూన్ 30 లో అంతమయ్యే ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే ఇవ్వడానికి అంగీకరించిన లక్ష టన్నులకు ఇది అదనం.

దక్షిణ ఆసియా దేశాల మధ్య సాధారణ సంబంధాల పునరుద్ధరణకు గైకొన్న ముఖ్యమైన చర్యలను పోర్డ్, భుట్టో సమర్థించారు.

వీటిలో ఇండియా, పాకిస్తాన్ మధ్య వాణిజ్య, రవాణా సౌకర్యాల పునరుద్ధరణ, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల మధ్య దౌత్య సంబంధాల పునరుద్ధరణవంటి చర్యలు వున్నాయి.

పాకిస్తాన్ స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్రతలను పరిరక్షించడమే అమెరికా విదేశాంగ విధానం ప్రధాన లక్ష్యమని ఫోర్డ్ పాకిస్తాన్ ప్రధాన మంత్రికి హామీ ఇచ్చారు.

"కాశ్మీర్ ప్రత్యేక హక్కులే ఇతర రాష్ట్రాలకు కూడా ఇవ్వాలి"

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ఉద్ఘాటన

మద్రాసు, ఫిబ్రవరి 8— ప్రధాని ఇందిరా గాంధి, షేక్ అబ్దుల్లాలమధ్య ఇటీవల జరిగిన చర్చలలో కాశ్మీర్‌కు ఎటువంటి ప్రత్యేక హక్కులైనా ఇచ్చివుంటే వాటిని ఇతర రాష్ట్రాలకు కూడా పొడిగించాలని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి కోరారు

ఢిల్లీలో శ్రీమతి గాంధితో అబ్దుల్లా జరిపిన చర్చలు గురించి వ్యాఖ్యానించవలసిందిగా కోరగా, కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమని డి. ఎం. కె. దృఢంగా నమ్ముతున్నదని అలాగే కాశ్మీర్‌కు ఎటువంటి హక్కులు ఇచ్చినా, వాటిని ఇతర రాష్ట్రాలకు ఇవ్వాలని కూడా మేము దృఢంగా కోరుతున్నామని శ్రీ కరుణానిధి చెప్పారు.

మన విద్యా విధానంలో వృత్తి శిక్షణ అవకాశాలు లేవని ఎవరూ అనలేరు. ఈ పుస్తకాల మోత బరువు అలవాటై మనం కూలీ పనికి బాగా పనికొస్తాము.

తిరుపతిలో విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

సినిమా రేట్ల తగ్గింపు ఆందోళనలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, ఫిబ్రవరి 7— నేడిక్కడ సమ్మె చేస్తున్న విద్యార్థులు, హోటళ్ళపై రాళ్ళు విసురుతూ దౌర్జన్యానికి దిగడంతో రైల్వే-పోలీసులు వారిని చెదరగొట్టేందుకు బాష్పవాయువు ప్రయోగించారు.

విద్యార్థుల పిలుపు మేరకు నేడు పట్టణంలో సంపూర్ణ హర్తాళ్ జరిగింది. ఈనెల ఎనిమిదవ తేదీ నుంచి సినిమాహాల్స్ రేట్లు తగ్గించడానికి హాలు యజమానులు, విద్యార్థుల మధ్య రాజీకి జిల్లా కలెక్టరు శ్రీ రాజాజి సిద్ కలెక్టరు, డి.యస్.పి ఇతర అధికారులు చొరవతీసుకుని కృషి చేశారు.

జయప్రకాశ్‌తో కాంగ్రెసు పార్టీ చర్చలు జరపాలి

శ్రీ చంద్రశేఖర్ సూచన

బొంబాయి, ఫిబ్రవరి 7— బీహార్‌లో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రారంభించిన ఉద్యమం కాంగ్రెసు పార్టీ సిద్ధాంతాలలో పెక్కింటికి ప్రజల మద్దతు కలదని. అందువల్ల కాంగ్రెసు పార్టీ జయప్రకాశ్ నారాయణ్‌తో సంప్రతింపులు జరపాలని పార్లమెంటుసభ్యుడు శ్రీ చంద్రశేఖర్ నేడిక్కడ అన్నారు

బీహార్ ఉద్యమం జయప్రకాశ్ సృష్టించినది కాదని. తమ దారుణమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రజాస్వామ్య సంస్థలు విఫలం కావడం వల్ల వాటిపట్ల ప్రజలకు విశ్వాసం పోయిన ఫలితంగానే తప్పనిసరి పరిస్థితులలో ఈ ఉద్యమం ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు

శ్రీ షిండే ప్రకటన

రాష్ట్ర ప్రత్తి రైతుల సంఘం అధ్యక్షుని ఖండన

గుంటూరు ఫిబ్రవరి 7— గుంటూరు జిల్లాలో పండిన పొడుగు పింజ ప్రత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలుచేసే సమస్య లేదని, అలా చేయడం వల్ల ప్రత్తి ధరలు పెరుగుతాయని నిన్న హైదరాబాద్‌లో కేంద్ర వ్యవసాయ శాఖ సేట్ మంత్రి శ్రీ ఎ.పి. షిండే చేసిన ప్రకటన పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రత్తి ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు, తాడికొండ సంఘాయతి సమితి అధ్యక్షులు శ్రీ పొదిలి అప్పారావు నేడొక ప్రకటనలో ఆశ్చర్యం వ్యక్తంచేశారు.

శ్రీ షిండే ప్రకటన కొద్ది రోజుల క్రితమే చిలకలూరిపేటలో జరిగిన ప్రత్తి రైతుల మహాసభలో ఇచ్చిన వాగ్దానాలకు విరుద్ధంగావుందని శ్రీ అప్పారావు అన్నారు.

ప్రత్తి రైతులకు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రత్తి రైతులకు ఇచ్చిన హామీలవల్ల కేంద్ర ప్రభుత్వ రోజు "పుండుకు పుల్ల పొడిచినట్లు" వుందని ఆయన పేర్కొన్నారు.

ఈ నెల 12 వ తేది సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాద్‌లోని ఎం. ఎస్. ఎ. క్వార్టర్స్‌లోగల ప్రత్తి రైతుల రాష్ట్ర కార్యాలయంలో జరుగనున్న కార్యవర్గం సమావేశానికి హాజరుకావలసిందిగా ఆయన ప్రత్తి రైతుల నాయకులను కోరారు.

గుంటూరుజిల్లాలో పలువురు వ్యవసాయ అధికారుల బదిలీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8—గుంటూరు జిల్లాలోని వందమంది సహాయ వ్యవసాయ విస్తరణాధికారులలో 20 మందిని మూకుమ్మడిగా బదిలీ చేశారని, ఫిబ్రవరి 15 వ తేదీనాటికి వారు "రిలీవ్" కావలసివుందని నేడిక్కడ విశ్వసనీయంగా తెలిసింది. జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కూడా బదిలీచేయడం జరిగింది.

గుంటూరు జిల్లా వెలుపలికి, జోన్ వెలుపలికి అనైరవై మందిని బదిలీచేశారని, ఇది పట్టాన్తర పథకం కింద జారీచేసిన ఆదేశాలకు విరుద్ధమని పేర్కొనబడింది.

ఒక్కసారే 20 మంది అధికారులను బదిలీచేయడం ఇక్కడ గొప్ప ఆశ్చర్యాన్ని కల్గించింది.

రబీ పంటకు రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు పంపిణీచేయడంలో ఈ వ్యవసాయ విస్తరణాధికారులలో పెక్కు మంది చక్కని కృషిచేసినట్టు తెలుస్తున్నది. సుమారుగా లక్ష్యం 70 000ఎకరాలు కాగా జిల్లాలో ఈ ఎడు మూడున్నర లక్షల ఎకరాలలో రబీ పంట వేస్తున్నారు.

జిల్లా అంతటా దాదాపు ఏడు వేలమంది నైట్రోజన్ ఎరువులు ఈ అధికారులు రాత్రింబవళ్ళుకృషిచేసి, 15రోజుల లోపలో రైతులకు పంచిపెట్టారు

ఉపరాష్ట్రపతి శ్రీ జట్టి అండమాన్స్ పయనం

భువనేశ్వర్, ఫిబ్రవరి 8— గత రాత్రి ఇక్కడకు వచ్చిన ఉపరాష్ట్రపతి శ్రీ బి.డి. జట్టి నేటి ఉదయం ప్రత్యేక విమానంలో పోర్టుబ్లెయిర్ బయలుదేరి వెళ్ళారు.

కేంద్ర సమాచార శాఖ స్టేట్ మంత్రి శ్రీ బి కె. గుప్తాల్, హోమ్‌శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓమ్‌మెహతా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీ జి. మురహరి కూడా శ్రీ జట్టివెంట అండమాన్ దీవులకు బయలుదేరి వెళ్ళారు.

విమానాశ్రయంలో ఒరిస్సా గవర్నర్ శ్రీ అక్బర్ అలీఖాన్ వారికి వీడ్కోలు ఇచ్చారు.

ఇమామ్ కుమారుని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— తన తండ్రిని విడుదల చేయనంతవరకు ఢిల్లీలో అల్లర్లు జరిగిన ప్రాంతంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పడం సాధ్యంకాదని అరెస్టయిన జుమ్మా మసీదు ఇమామ్‌కుమారుడు సయ్యద్ అహ్మద్ బుఖారి నేడిక్కడ అన్నారు.

ప్రభుత్వం ముందుగా వేసుకున్న ఎదకం ప్రకారమే, కొందరు కాంగ్రెస్‌వారితో కలసి తన తండ్రిని అరెస్టు చేసిందని ఆయన విమర్శించారు. మైనారిటీలు, ఇతర బలహీన వర్గాలకోసం తన తండ్రి చేస్తున్న కృషిని ప్రభుత్వం సహించలేక ఆయనను అరెస్ట్ చేసిందని ఆయన ఆరోపించారు.

అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టయిన జుమ్మా మసీదు ఇమామ్‌కు బదులు చేసినపుడే ఆ ప్రాంతంలో సాధారణ పరిస్థితులు నెలకొనగలవని ముస్లింలీగ్ అధ్యక్షుడు ఇబ్రహీం సులేమాన్ సేఠ్ నేడిక్కడ అన్నారు.

ఆయన ఒక ప్రకటన చేస్తూ, జుమ్మా ప్రార్థనలకు నేటి మధ్యాహ్నం ఇక్కడ హాజరైన వేలాదిమంది ముస్లింల భావాలను బట్టే, ఆ ప్రాంతంలో ఇంకా సాధారణ పరిస్థితులు నెలకొనలేదని స్పష్టం అవుతున్నదని పేర్కొన్నారు.

ఆదివారం పంపుతనలపై న్యాయ విచారణ జరగాలని ఆయన కోరారు.

బస్సు మీదుగా పోగా నలుగురి మృతి

బొంబాయి, ఫిబ్రవరి 8— సెంట్రల్ బొంబాయిలో మాహిమ్‌తహామార్గ్ వద్ద పాఠశాల బస్సు ఒకటి కాలిబాటపైకి ఎక్కడం వల్ల విన్న నలుగురు అక్కడికక్కడే మరణించారు.

చనిపోయిన వారందరు కాలిబాటపై నివసిస్తున్నవారని. వారిలో ఇద్దరు స్త్రీలు. రెండు సంవత్సరాల బాలుడు వున్నారని పోలీసులు తెలియజేశారు. బస్సు డ్రయివరును అరెస్టుచేశారు.

పుస్తకాలు

కొత్తలోకము

ఆధునికాంధ్ర కవిత్వాన్ని సంప్రదాయబద్ధమైన ధందస్సులో చైతన్యవంతంచేసిన కవులలో శ్రీ జాషువాకు గల స్థానం గురించి వేరే చెప్పనవసరంలేదు వారి 80 వ జయంతి సందర్భాన వారి కుమార్తె శ్రీమతి హేమలతా లవణం జాషువా దర్శించిన "కొత్తలోకము" కావ్యాన్ని పునర్ముద్రించి, తెలుగు పాఠకులకు అందజేశారు.

కవి భగవద్భక్తుడు— దైవ చింతన కలవాడు— కాని దేవుని పేర జరుగుతున్న మోసాలకు, అశ్యత్యాలకు మూఢత్వానికి ఆనేదన చెందుతూ, నిందాస్తుతులతో "కొత్తలోకం"లో లౌకికోక్తి ప్రారంభమవుతుంది.

"ఎవరడిగినాడు విన్నీ అవకతవక సృష్టి చేయమని" అని భగవంతుని నిగ్గదీయగలిగిన జాషువా

"నాకున్ భక్తులసంఖ్య సంఖ్యలుగ నున్నారన్న గర్వంబుతో
నాకంబున్ విడనాడి భూవలయమున్ సందర్శింపగా వచ్చువా
యీకల్ లోకలు దుర్చి వంపెదరు విన్నీ నాటి వానా మతో
ద్రేకుల్ వాకొననేల పెట్టరొకరున్ దీర్థ ప్రసాదంబులన్"

అని భయపెట్టగలడు కూడా !

"విన్ను చూపమని నర్పకుని వెడ
చూడుమంచు గడిని జూపినాడు
గుడిటిలోయి చూడ గుండ్రాయి వైనాడ
చెందు కిటురైతి వేడ్పవచ్చె" అని

అవేదన చెందుతాడు.

ఈ కావ్యాన్ని శ్రీ జాషువ తమ ధర్మపత్నికి అంకితమిచ్చారు.

జాషువా హృదయానికి దర్పణం "కొత్తలోకము"— వారి కవితాధారకు ఈ చిన్న పుస్తకం ఒక పద్మపుటనక !

శ్రీమతి హేమలత ఈ కావ్యాన్ని పునర్ముద్రించి పితృఋణాన్ని తీర్చుకున్నారు.

(కొత్తలోకము (కవిత) జాషువా వెల మూడు రూపాయలు. ప్రతులకు : హేమలతా లవణం, ఎడమట, విజయవాడ—6)

కొండగాలి

నిరక్షరాస్యులూ, అమాయకులైన గిరిజనులను ప్రభుత్వోద్యోగస్తులు, షావుకార్లు దయాదాక్షిణ్యాలు లేకుండా దోచుకుతింటూ వుండడం మనకు కొత్తకాదు. అట్టి దోపిడీ విధానం క్రమతిమించినప్పుడు పిల్లివంటి ప్రజలు పులుల్లా తిరగబడక తప్పదు. అనాటి తూర్పు గోదావరి

వచ్చే పదేళ్ళలో లక్షలాది ప్రజలు మరణించే ప్రమాదం

—ప్రపంచం బ్యాంకి అధ్యక్షుని హెచ్చరిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 8— సంపన్న దేశాలేకాక, ఆయా ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం కారణంగా, వచ్చే పదు లేక వది సంవత్సరాలలో లక్ష మంది ప్రజలు మరణించవచ్చునని ప్రపంచ బ్యాంకి అధ్యక్షుడు రాబర్ట్ మెక్ నమారా మొన్న రాత్రి హెచ్చరించాడు.

పెట్రోలు ఉత్పత్తిచేసే దేశాల నుంచి సహాయం అధికంగా అందుతున్నందుకు ఆయన హర్షం వ్యక్తంచేస్తూ, ఇంత కాలంగా అధిక మొత్తాలలో విరాళాలు అందచేస్తున్న దేశాలనుంచి సహాయం తగ్గిపోవడాన్ని విమర్శించాడు.

ఇండియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఆఫ్రికన్ దేశాలలో నివసిస్తున్న 80 నుంచి 100 కోట్ల మంది ప్రజలు ఇందువల్ల బాగా దెబ్బతినగలరని మెక్ నమారా అన్నాడు.

అమెరికా, కెనడా, జపాన్ వగైరాలు పాత దేశాల సహాయం తగ్గిపోయిందని, ద్రవ్యోల్బణంతో సమానంగాను, తమ ఆదాయంతోను సమానంగాను, ఈదేశాలు సహాయం అందచేయడంలేదని ఆయన చెప్పారు.

పబ్లిక్ టెలివిజన్ నెట్‌వర్క్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మెక్ నమారా ఈ వ్యాఖ్యలు చేశారు.

వర్తమానదేశాలు, భూమిలేని పేదలపట్ల ప్రదర్శిస్తున్న ఆలక్ష్యాన్ని కూడా ఆయన విమర్శించారు. ఈ దేశాలలో ఆదాయాల పంపిణీ, సంపన్న దేశాలకంటె అధ్వాన్నంగా వున్నదని ఆయన అన్నాడు. భూమిలేని పేదల ఉద్ధరణ, వారి ఉత్పాదకశక్తిని పెంపొందించడంలోనే ఇమిడివున్నదని మెక్ నమారా చెప్పాడు. ఇందుకు ప్రభుత్వ సేవల వంటివి పునర్వ్యవస్థీకరణ అవసరమని ఆయన సూచించాడు.



విజయవాడలో జరుగుతున్న ఆంధ్ర రచయిత్రుల మహాసభలో ఉపన్యసిస్తున్న "పద్మశ్రీ" భానుమతీ రామకృష్ణ, వేదికపై సభాధ్యక్షురాలు కర్నాటక శాసనసభ స్పీకర్ శ్రీమతి కె.ఎస్. నాగరత్నమ్మ, సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ దేవులపల్లి రామానుజరావు, శ్రీమతి ఓటుకూరి లక్ష్మీకాంతమ్మలను ఫొటోలో చూడవచ్చు

"సాహిత్యం అభ్యుదయ భావప్రేరణ కలిగించాలి"

తెలుగు రచయిత్రుల సభలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి హితవు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 7—రానున్న 25 సంవత్సరాల కాలంలో దేశంలోని వివిధ రంగాలలోగల ప్రజానీకం ఏరీతిలో అభ్యుదయ పథాన్ని అనుసరిస్తూ ఎదగవలెనో ఇప్పుడే ఊహించడానికి ప్రేరణ చేసే రచనలు చేయాలని, ఆ రచనలు సమాజంలోని లోపాలను ఎత్తిచూపవలెనని ఆంధ్ర రచయిత్రుల సప్తమ మహాసభకు ఇక్కడ ప్రారంభోత్సవంచేస్తూ డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి ఉద్బోధించారు.

సృజనాత్మకమైన, చైతన్యవంతమైన రచనలు నేడు లభిస్తున్న ఆదరణ మున్ముందు రానున్న అభ్యుదయాన్ని సూచిస్తున్నదని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

విద్యావంతులైన స్త్రీలు అధిక సంఖ్యలో ఈనాడు ముందుకు వస్తున్నారని, కాని పాతిక సంవత్సరాల క్రితం అట్టి అవకాశం లేదని అన్నారు. స్వరాజ్యం వచ్చిన అనంతరం స్త్రీలు విద్యావంతులై దాల్ ఉద్యోగాలుచేస్తూ సాంకేతిక, వైద్య, సాంఘిక రంగాలలో పురోగమిస్తున్నందులకు ఆయన హర్షాన్ని వెలిబుచ్చారు.

ఆంధ్ర రచయిత్రుల సప్తమ మహాసభలు నేటి సాయంత్రం ఇక్కడి రైస్ మిల్లర్స్ భవనంలో కర్నాటక శాసనసభ స్పీకర్ శ్రీమతి కె. యస్. నాగరత్నం అధ్యక్షతన ప్రారంభమైనాయి.

శ్రీమతి నాగరత్నమ్మ అధ్యక్షోపన్యాసం చేస్తూ, ఈ సంవత్సరం అంతర్జాతీయ స్త్రీల సంవత్సరం కనుక తాము ఆంధ్రదేశంలోని ప్రముఖ రచయిత్రులనుచూచి వారితో కొంతసేపు గడపాలనే ఉద్దేశంతో ఇక్కడకు వచ్చామని అన్నారు.

దేశంలో ఆనాడిగా స్త్రీలకు గౌరవం వున్నదని, కాని ఈ 20 వ శతాబ్దంలోనే స్త్రీలలో నిజమైనచైతన్యం ప్రారంభమయిందని అన్నారు. స్త్రీలు స్వాతంత్ర్య సమరంలో పాల్గొనడంచేత వారిలో స్త్రీజాతి ప్రారంభ మయినదన్నారు. ఈ 25 సంవత్సరాలలో స్త్రీలు పోలీసు ఉద్యోగాలు మొదలు కునిదేశపాలన, మొదలైన అన్నిరంగాలలో రాణిస్తున్నారని ఆమె అన్నారు.

పద్మశ్రీ శ్రీమతి భానుమతి పుస్తక ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం ప్రసంగిస్తూ మహిళలు వ్రాసే నీతి యల్పు మీద నేడు గ్లామర్ పెరిగిందని, దాని ప్రభావం నివిమాల మీద కూడా పడిందని అన్నారు. ఏ విషయాన్ని అయినాప్రజలకుఅందచేయాలంటే సినిమాలే ముఖ్యమైన ప్రచార సాధనమని అన్నారు.

సినీ డైరెక్టర్లకు కూడా నేడు మహిళలు వ్రాసిన నవలలపై మోజు పెరగడం, వాటిని చిత్రీకరిస్తే ప్రజలు ఆదరించడం జరుగుతున్నదని ఆమె అన్నారు. రచయిత్రులను ప్రోత్సాహపరచవలసి వున్నదని అన్నారు. సినిరంగంలోకి వచ్చినప్పటినుంచి తాము పిట్టకథలను వ్రాస్తున్నామని అన్నారు ఆమె "మల్లీశ్వరి"లో పి పాటనుపాడినిపించారు. ఇంతలో శ్రీమతి జమున సభలోకి రాగానే ఆమె జమునసమక్షంలో లక్ష్మి వస్తున్నదని అన్నాడు.

అధ్యక్షోపన్యాసానంతరం శ్రీమతి కె. యస్. నాగరత్నమ్మ కూడా ఒక పాట పాడారు. సాహిత్యసభ కొంతసేపు సంగీత సభగా మారింది.

సినీనటి శ్రీమతి జమున మాట్లాడుతూ, తాను కూడా రచయిత్రి అయిందుకు, సభలో పాల్గొనేందుకు ప్రయత్నించగలమని అన్నారు. ఆమె శ్రీమతి భానుమతిని చూపి ఆమెలోలక్ష్మి, సరస్వతులు కలిసివున్నారని అన్నారు.

రాత్రి ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతికాత్రగడ్డ వెంకట లక్ష్మమ్మ స్వాగతోపన్యాసంచేస్తూ మహాసభలలో వార్తాసేవకులకు ఆంధ్రప్రదేశ్ నాలుగుచెరగులనుండి వచ్చిన రచయిత్రులకు స్వాగతం చెప్పారు. మహిళా సంవత్సరంలో ఆంధ్ర రచయిత్రుల సప్తమ మహాసభలు జరగడం ఆనందదాయకమని అన్నారు.

సాహిత్య రంగంలో మణుపవలె ప్రకాశిస్తూ బహుళ జనాదరణను, బహుళ ప్రచారాన్ని పొందుతున్నవారు రచయిత్రులేనని అన్నారు.

కుమారి వాసిరెడ్డి సీతాదేవి రచయిత్రుల సంఘ నివేదికను సమర్పిస్తూ, మహిళలు సహజమైన వెనుకబడి వుండే లక్షణాన్ని ఇంకా పూర్తిగా విడచిపెట్టలేని స్థితిలో వున్నారని అన్నారు. స్త్రీకి అడుగడుగునా పోటీలు తలఎత్తే ఈ ప్రపంచంలో ముందుకువచ్చే అవకాశాలు చాల తక్కువగా వున్నాయని, అటువంటి స్త్రీలోకానికి చేయూత ఇవ్వడం ఈ సంఘం ముఖ్య ఉద్దేశమని అన్నారు.

ఆహ్వాన సంఘ కార్యదర్శిని శ్రీమతి వాసిరెడ్డి కాశీరత్నం నివేదికను సమర్పిస్తూ, జీవితాన్ని సమగ్రదృష్టిలో చూస్తూ మానవ హృదయాలను అర్థంచేసుకొంటూ రచనలు సాగించే రచయిత్రులకు తమ స్వాగతాన్ని అందచేశారు.

సమావేశాలకు రాష్ట్రం నలుమూలల నుంచి రచయిత్రులు, సభ్యులు వచ్చారు. వారిలో శ్రీమతి బసవరాజు రాజ్యలక్ష్మమ్మ, కనువర్తి పరలక్ష్మమ్మ, కె. రామాంజమ్మ, గోవిందరాజుల సీతాదేవి, వేదుల శకుంతల పరిషత్ సోమేశ్వరి, దేవులపల్లి రామానుజరావు, ఓటుకూరి లక్ష్మీకాంతమ్మ, డాక్టర్ కృష్ణకుమారి, రెన్నేటి హేమలత వున్నారు.

సమావేశానికి పట్నంలోని స్త్రీ పురుషులు ఉత్సాహంతో లేనంతగా హాజరవడంవల్ల చోటు లేక జనం బయట నిలబడవలసివచ్చింది.

శ్రీమతి ఓటుకూరి లక్ష్మీకాంతమ్మ వందన సమర్పణ చేశారు.

సభానంతరం శ్రీమతి తుర్లపాటి కృష్ణకుమారి కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు.

విశాఖ జిల్లాపరిషత్ ఛైర్మన్‌చే శ్రీ భాట్టం ఆరోపణలు ఖండన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 8— హరిజన సంక్షేమానికి కేటాయించిన 15 లక్షల రూపాయలను విశాఖజిల్లా పరిషత్తు సాధారణ నిధులకు మళ్ళించినట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి జిల్లాలోను, ఇతర ప్రాంతాలలో తరచుగా చేస్తున్న ప్రకటనలు పూర్తిగా అసత్యమైనవని, రాజకీయ దురుద్దేశంతో కూడినవని పరిషత్ ఛైర్మన్ శ్రీ సాగి సీతారామరాజువిన్న ఇక్కడపత్రికా గోష్ఠిలో ఖండించారు.

ప్రభుత్వపు ప్రత్యేక అనుమతిలేకుండా, ఒక ప్రయోజనంకోసం కేటాయించిన నిధిని మరొక దానికి మళ్ళించే అధికారం జిల్లా పరిషత్తుకు లేదని ఆయన అన్నారు.

సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి వైఖరిని ఆరికట్టాలని, లేకపోతే జిల్లాలో కాంగ్రెసు పార్టీకి దెబ్బ తగులుతుందని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

నీపా చాక్‌లెట్ల ఫ్యాక్టరీ విక్రయానికి నిర్ణయం

అసెంబ్లీలో వ్యవసాయ మంత్రి శ్రీ చొక్కారావు వెలడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— 1958 లో నీపా చాక్‌లెట్ల యూనిట్‌ను ప్రారంభించిన నాటినుంచి 14.30 లక్షల రూపాయల నష్టం వచ్చిన దృష్ట్యా ఆ యూనిట్‌ను అమ్మివేయ దానికి నిజాం సుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ కమిటీ నిర్ణయించిందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జె చొక్కారావు నిన్న అసెంబ్లీలో వెలియచేశారు.

శ్రీయుతులు ఓంకార్, ఏ. శ్రీరాములు, శ్రీమతి ఈశ్వరీబాయి వగైరాలు ప్రతిపాదించిన ఒక సావధాన తీర్మానానికి సమాధానం చెబుతూ హైదరాబాద్ నుంచి యూనిట్‌ను బయటకు తరలించరాదన్న నిబంధనకు లోబడి విక్రయం పుంటుందని మంత్రి పేర్కొన్నాడు.

నష్టాలను నివారించే ఉద్దేశ్యంతో ఈ ఫ్యాక్టరీని మూసివేశారని, దానికి సంబంధించిన బాయిలర్‌ను పారిశ్రామికాభివృద్ధి సంస్థకు చెందిన ఎసిటిక్ యాసిడ్ ప్లాంట్‌కు అద్దెకు ఇచ్చారని శ్రీ చొక్కారావు తెలిపారు. నిజాం సుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం లేబీ ధరకు అవసరమైన వంద టన్నుల పప్పు యిచ్చేందుకు ఒప్పుకున్నదని, ఆ పప్పు కొనుగోలుచేయడంవల్ల 1971-72 లో ఈ చాక్‌లెట్ ఫ్యాక్టరీకి కొంతలాభం వచ్చిందని ఆయన చెప్పారు.

కర్రకి పాల్పడుతున్నందువల్ల ప్రైవేటు చాక్‌లెట్ ఫ్యాక్టరీలు లాభాలు గడిస్తున్నాయని శ్రీ చొక్కారావు అన్నారు.

విజయవాడ, ఫిబ్రవరి 8— మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ పట్టణశాఖ ఆధ్వర్యాన రేపు సాయంత్రం 6 గంటలకు ఇక్కడ న్యూ ఇండియా హోటల్ సెంటర్‌లో అధిక ధరలకు వ్యతిరేక బహిరంగసభ జరుగుతుంది. సభలో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ప్రసంగిస్తారు. సభకు ముందు వించిపేట సెంటర్‌నుంచి సభాస్థలికి ఊరేగింపు కొనసాగుతుంది.

విశాఖకు ఆరు కోట్ల ఖర్చుతో భూగర్భపు డ్రయినేజి పథకం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 8—పట్నంలో ఆరు కోట్లరూపాయలు వ్యయంకాగల సమగ్ర భూగర్భ డ్రెయినేజ్ పథకాన్ని ప్రజారోగ్య ఇంజనీరింగ్ శాఖ రూపొందించినట్టు విశాఖపట్నం మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసర్, కమిషనర్ శ్రీ పి.డి. అర్జా తెలియజేశారు. కార్యక్రమంలో వివరమైన అంచనాలు రాష్ట్రప్రభుత్వానికి సంపించడం జరుగుతుందని కూడా ఆయన చెప్పారు.

భూగర్భ డ్రయినేజ్ పథకం కార్యక్రమం ప్రాంతానికి మొదటి చర్యగా ఇక్కడ సూయేజ్ ఫారమ్‌లో 7.25 లక్షల రూపాయల వ్యయంతో ఒక యంత్రాన్ని ఏర్పాటుచేయడం జరుగుతుందని శ్రీ అర్జా తెలియజేశారు.

విశాఖపట్టణానికి భూగర్భ మురుగు నీటి పారుదల సౌకర్యం లేదు. ఇళ్ళల్లో నుంచి వచ్చే నీరు, మురికి విడులలోని వర్షపు మురుగు కాలవలలోకి ప్రవహిస్తూ వుంటాయి.

నెల్లూరులోని జరీ పరిశ్రమ పరిస్థితి

మంత్రి శ్రీ కేశవులు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8 — మన రాష్ట్రంలో బంగారు, వెండి, జలరాట (జరీ) ఉత్పత్తి చేసేందుకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం విషయంలో పరిశీలన జరుపుటకు కొందరు నిపుణులను సూరత్ పట్టణానికి పంపించాలన్న ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చేనేత శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు నిన్న శాసన మండలిలో తెలియచేశారు.

నెల్లూరులోని చేనేత సహకార సంఘాల ఆధ్వర్యాన ఉన్న జరాట ఉత్పత్తి విభాగానికి తగిన ఆర్థికసహాయం అందచేయాలన్న ప్రతిపాదనలు కూడా వున్నాయని మంత్రి తెలియచేశారు

శ్రీ వై.సి. రంగారెడ్డి ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి శ్రీ కేశవులు సమాధానం చెబుతూ నెల్లూరు సంస్థకు యంత్ర పరికరాల కొనుగోలుకు 2.99 లక్షల రూపాయలు ప్రభుత్వం ఋణంగా ఇచ్చిందని అన్నారు.

ఎన్నో కారణాలవల్ల సంస్థ ఉత్పత్తి కుంటువడిందని సూరత్ నుంచి వెండి తీగెను అప్పుగా తీసుకొనడం జరుగుతున్నదని, ఆర్థిక ఇబ్బందులవల్ల అప్పును సకాలంలో తీర్చకపోవడంవల్ల సూరత్‌వారు వెండి తీగెను సంపించకుండానికి విరాకరించారని మంత్రి పేర్కొన్నారు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 8— విశాఖలోని విమాన కిటాగం శాఖ సిబ్బంది 200 బస్తాల ఎరువును దొంగరవాణా చేస్తున్న రెండు లారీలను ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులలో మొన్న స్వాధీనం చేసుకొన్నారు.

ఈ సందర్భంగా లారీ డ్రయివర్లు, క్లీనర్లతో పాటు అయిదుగురిని అరెస్టు చేసినట్టు ఇక్కడ విడుదలచేసిన అధికార ప్రకటనలోనట్టి తెలుస్తున్నది

అంచనాల సంఘం సభ్యులపట్ల టి.టి.డి. అధికారి వైఖరి

శ్రీ రాఘవాచారిచే కౌన్సిల్‌లో హక్కుల తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— తిరుమల, తిరుపతి దేవస్థానం రవాణాసంస్థ మేనేజర్ శ్రీ ఎన్. సుధాకర్ అంచనాల సంఘం సభ్యులపట్ల అవమానకరంగా అభ్యంతరకరంగా ప్రవర్తించారని, అతనిపై సభా హక్కుల తీర్మానాన్ని శ్రీ వి. వి. రాఘవాచారి నిన్న శాసన మండలిలో ప్రతిపాదించారు.

తీర్మానాన్ని వ్యతిరేకించిన తదుపరి సభా హక్కుల సంఘానికి పంపించవచ్చో లేదో అన్న అంశంపై తన నిర్ణయాన్ని రెండు రోజులలో తెలుపగలనని సభాధ్యక్షుడు శ్రీ ఎన్. వెంకటసుబ్బయ్య ప్రకటించారు.

శ్రీ రాఘవాచారి తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ పని చేస్తున్న తీరును పరిశీలించేందుకు అంచనాల సంఘం గత నెల రెండవ తేదీన టి. టి. డి. ట్రాన్స్‌పోర్టుకు చెందిన సంస్థను సందర్శించిందని అన్నారు.

అక్కడ మేనేజర్ శ్రీ సుధాకర్ అంచనాల సంఘం స్టోర్స్‌ను పరిశీలన కూడా చేయనీయలేదని శ్రీ రాఘవాచారి అన్నారు.

అంచనాల సంఘం అధ్యక్షుడు శ్రీ గాలేటి వెంకటేశ్వర్లు శ్రీ రాఘవాచారి చెప్పిన వివరాలను సమర్థించారు.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణ రాజు సమాధానం చెబుతూ, దేవస్థానం నుంచి సమాధానం రాలేదని, 12 వ తేదీ వరకు గడువు ఇవ్వాలని కోరారు.

సౌదీ అరేబియానుంచి ముడి పెట్రోలు సప్లయి అవకాశాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 — క్రూడాయిల్ సరఫరా, విస్తృత ఆర్థిక సహకారంద్వారా మరింత పటిష్ఠత ద్వైపాక్షిక సంబంధాలు గురించి, సౌదీ అరేబియా పెట్రోలియం మంత్రి షేక్ అహ్మద్ జాకియామని విన్న రెండవరోజున భారత నాయకులతో జరిపిన చర్చలలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చాయి. ప్రపంచంలో క్రూడాయిల్ ఉత్పత్తిలోనే ఉత్పత్తి దేశాలలో సౌదీ అరేబియా తృతీయ స్థానం పొందుతున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో విన్న 40 నిముషాల పాటు జరిపిన చర్చలలో ఇండియా, సౌదీ అరేబియాలమధ్య సన్నిహితమైన-విస్తృతమైన సహకారం అవశ్యకతను శ్రీ యమాని నొక్కి చెప్పారు.

పెట్రోలియం మంత్రి శ్రీ కె. డి. మాలవీయతో జరిపిన చర్చల అనంతరం, షేక్ యమాని ప్రధాన మంత్రిని కలుసుకున్నారు.

శ్రీమతి గాంధీతో షేక్ యమాని జరిపిన చర్చలలో పూర్తి అవగాహన కుదిరినట్లు అధికార వర్గాలవారు పేర్కొన్నారు.

తన ప్రాంతాలలోని పరిస్థితులను శ్రీమతి గాంధి షేక్ యమానికి వివరించారు. పాకిస్తాన్‌లో సాధారణ సంబంధాలు నెలకొల్పుకొనడానికి ఇండియా గైకొన్న చర్యలను శ్రీమతి గాంధి వివరించారు. పశ్చిమాసియాలో పరిస్థితిని, పెట్రోలు ధరల హెచ్చింపువల్ల వర్తమానదేశాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా వారు చర్చించారు. ఈ సందర్భంగా వర్తమానదేశాలకు పెట్రోలియం ఉత్పత్తి దేశాలు ఏ విధంగా సహాయం చేయగలవో కూడా వారు పరిశీలించారు.

ఈ చర్చలు చాలా ప్రయోజనకరంగా వున్నట్టు ఆ తర్వాత అధికారులిందడం జరిగింది. శ్రీమతి గాంధి అయినకు ఇచ్చిన విందు సందర్భంగా కూడా చర్చలు కొనసాగాయి.

ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం. షేక్ యమానిలు పాటు జరిపిన చర్చలలో ఆర్థిక, సాంకేతిక సహకారం గురించి చర్చలు జరిపారు. ఇండియా సాంకేతిక నైపుణ్యాన్ని సౌదీఅరేబియన్లు వినియోగించుకొనడానికి గల అవకాశాలను గురించి పరిశీలించారు.

ప్రభుత్వ ఆస్పత్రులకు రొట్టెల సప్లయి

అసెంబ్లీలో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8 — రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు రొట్టెలు సప్లయిచేయవలసిందని శాసన 'మోడల్ బ్రెడ్' ఉత్పత్తిదారులను కోరామని, అయితే అయితే స్టోషం చాలనందున సప్లయి చేయజాలమని వారు తమ అశక్తతను వెల్లడించారని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజమల్లు నిన్న అసెంబ్లీలో శ్రీ డి. కృష్ణారెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అయితే ఈ విషయంలో తన కృషిని కొనసాగించగలనని మంత్రి చెప్పారు.

కొందరు ప్రైవేటు ఉత్పత్తిదారులు ఆస్పత్రులకు సప్లయి చేస్తున్న రొట్టెల వాణ్యత సరిగా వుండడంలేదని ఆయన అంగీకరించారు.

200 బస్తాల ఎరువుల పట్టివేత

ఒరిస్సా సరిహద్దులో రెండు లారీల స్వాధీనం

హైదరాబాద్, ఫిబ్రవరి 8— విశాఖలోని విమాన కిటాగం శాఖ సిబ్బంది 200 బస్తాల ఎరువును దొంగరవాణా చేస్తున్న రెండు లారీలను ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులలో మొన్న స్వాధీనం చేసుకొన్నారు.

ఈ సందర్భంగా లారీ డ్రయివర్లు, క్లీనర్లతో పాటు అయిదుగురిని అరెస్టు చేసినట్టు ఇక్కడ విడుదలచేసిన అధికార ప్రకటనలోనట్టి తెలుస్తున్నది

కృష్ణాజిల్లా షెడ్యూల్డ్ కులాల కోపరేటివ్ సొసైటి

పామర్రు, ఫిబ్రవరి 8—కృష్ణాజిల్లా షెడ్యూల్డ్ కులాల కోపరేటివ్ సొసైటి డైరెక్టరుగా శ్రీ దండాబత్తుని వెంకటేశ్వరరావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

సారా కంట్రాక్టులలో తణుకు అధికారులకు వాటాలు

అసెంబ్లీలో సి.పి.ఐ. సభ్యుడు శ్రీ నాగిరెడ్డి ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— తణుకు పట్టణంలో సారాయి కంట్రాక్టులలో సర్కిల్, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు వాటాలు వున్నాయని, అందువల్లనే కంట్రాక్టులు నాటుసారా అమ్మినా ఎటువంటి చర్యా తీసుకొనడంలేదని అసెంబ్లీలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎం. నాగిరెడ్డి ఆరోపించారు.

ఎక్సయిజ్‌శాఖలో మంచిపని ద్వారా సారాను పరిశీలించడానికి సంబంధించిన ఒక ప్రశ్నపై చర్చ సందర్భంగా సభ్యుడు ఈ ఆరోపణ చేశారు.

ఈ విషయంలో దర్యాప్తు జరిపించడానికి మంత్రి శ్రీ పుచ్చపోతులురెడ్డి అంగీకరించారు.

అంతకుముందు ప్రధాన ప్రశ్నకు సమాధానం చెబుతూ, ప్రతి దుకాణంలో సారాను పరిశీలించడానికి తాలూకా స్థాయిలోని ఎక్సయిజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లకు ఏటద్దులిస్తున్నదం జరిగిందని మంత్రి తెలిపారు.

నేడే ఉక్కు ఫ్యాక్టరీపై అఖిలపక్ష సదస్సు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— విశాఖ ఉక్కు కర్మాగారంపై అఖిలపక్ష సదస్సు ఫిబ్రవరి 9 వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు ఇక్కడి పర్వీన్ హోటలు జరుగుతుందని కన్వీనర్ శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న ఇక్కడ ప్రకటించారు.

చేనేత నాయకుని మృతికి ప్రగడ కోటయ్య సంతాపం

హైదరాబాద్, ఫిబ్రవరి 8—శ్రీకాకుళం జిల్లాకు చెందిన ప్రముఖ చేనేత నాయకుడు శ్రీ కానిన సత్యరాజు నిన్న కరసన్న పేటలో మృతిచెందినందుకు సంతాపం తెలుపుతూ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ఒక ప్రకటనచేశారు.

గుణదలలో సెయింట్ మేరీ స్వరోత్సవాలు

ఫిబ్రవరి 10, 11 తేదీలలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 8—గుణదల కొండపై సెయింట్ మేరీస్ విగ్రహాన్ని నెలకొల్పిఇప్పటికి 50 సంవత్సరాలు అయిందని, ఈ సంవత్సరం స్వర్ణోత్సవాన్ని నిర్వహిస్తున్నారని ఫాదర్ మారంపూడి జోజి తెలియచేశారు.

క్రిస్టియన్ మిషనరీ సెకరెండ్ ఫాదర్ ఫెస్టోవి 1923 సంవత్సరంలో గుణదలలో 25 ఎకరాలను ప్రభుత్వంనుంచి సేకరించారని, ఎడుకం సెటిల్ మెంటును నిర్మించడానికి పూనుకున్నారని. కాని అక్కడ సెటిల్ మెంటుకు బదులుగా అనాథశరణాలయాన్ని నిర్మించాలని అన్నాడు.

1925 సంవత్సరంలో గుణదల కొండపైన వున్న ఒక గుహలో సెయింట్ మేరీస్ విగ్రహాన్ని నెలకొల్పడం జరిగిందని అన్నాడు. 1951 సంవత్సరంలో విదేశాల నుంచి సెయింట్ మేరీస్ విగ్రహాన్ని తీసుకువచ్చి, అదే ప్రదేశంలో నెలకొల్పి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఉత్సవాలు సమర్పిస్తూవుండడంలో అన్ని మతాలవారు ఆకర్షింపబడినారని ఈ సంఖ్య నేటికి లక్షపైగా పెరిగిందని అన్నాడు.

ఈ సంవత్సరం ఫిబ్రవరి 10, 11 తేదీలలో స్వర్ణోత్సవాలను నిర్వహించుటకు చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయని ఫాదర్ తెలియజేశారు. సుమారు మూడు లక్షల జనం ఈ ఉత్సవాలకు రానున్నట్టు ఆయన తెలియజేశారు.

చిన్న గ్రామంగా వున్న గుణదల నేడు పట్టణంగా మారిందని, గుణదల కొండ చుట్టూ అనేక విద్యాసంస్థలకు నిలయంగా వున్నదని ఆయన అన్నాడు.

వీధి వీధి

బంగారం, వెండి ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 8—

వెండి కిలో	1060-00
" పదిగ్రాములు	10-70

బొంబాయి, ఫిబ్రవరి 8—

బంగారం స్టాండర్డ్	539-00
వెండి (.996)	1037-00
" (.999)	1024-00

టేబుల్ టెన్నిస్‌లో రష్యాపై చెకొస్లావాకియా విజయం

కలకత్తా, ఫిబ్రవరి 8— ఇక్కడ జరుగుతున్న 33 వ ప్రపంచ టేబుల్ టెన్నిస్ పోటీలలో ఇండియా పరాజయాలు నేడు కూడా కొనసాగగా, పురుషుల పోటీలో చెకొస్లావాకియా సోవియెట్ యూనియన్‌పై 5-0 స్కోరుతో విజయం సాధించింది.

దీనితో నేడ్‌లింగ్ కప్ పోటీలో ఫైనల్ రౌండుకు చేరుకొనడానికి చెకొస్లావాకియా అవకాశాలు మెరుగయ్యాయి. కిందటిరాత్రి చెకొస్లావాకియా 5-3 స్కోరుతో స్వీడన్‌ను ఓడించింది.

'బి' గ్రూపులో చైనా 5-0 స్కోరుతో హంగరీని ఓడించింది.

మ్రీల విభాగంలో దక్షిణ కొరియా, సోవియెట్ యూనియన్ నుంచి గట్టి పోటీని ఎదుర్కొన్నది. అయితే చివరికి దక్షిణ కొరియా విజయం పొందింది.

ఇండియా మ్రీల జట్టును హంగరీ జట్టు, పురుషుల జట్టును రుమేనియా జట్టు ఓడించాయి.

231 పరుగులకు ఆస్ట్రేలియా ఆలౌట్

పూనా, ఫిబ్రవరి 8—ఇక్కడ ప్రపంచ మహిళా క్రీడాకారులలో జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్టు మ్యాచ్‌లో నేడు రెండవ రోజున లంచ్ సమయానికి 82 నిమిషాలు ముందుగా, 231 పరుగులు చేసి ఆస్ట్రేలియా ఆలౌట్ అయింది.

ఇండియా జట్టులో దియానా ఇడర్జీ అద్భుతమైన బౌలింగ్ చేసుకున్నారు.

ఇండియా జట్టు బ్యాటింగ్ ప్రారంభించి 20 నిమిషాలలో ఒక వికెట్ నష్టానికి 18 పరుగులు చేసింది.

మెల్‌బోర్న్ క్రికెట్

మెల్‌బోర్న్, ఫిబ్రవరి 8—ఇంగ్లండ్‌లో గత అయ్యాడు. ఆయన మంచి క్రీడాకారుడు. ఆయన కడపటి క్రికెట్ టెస్టులో నేడు ఆస్ట్రేలియా మొదటి రోజున తమ మొదటి ఇన్నింగ్స్‌లో 152 పరుగులు చేసి ఆలౌట్ అయింది.

అఖిల భారత కబడ్డీ పోటీలకు రాష్ట్ర జట్టు

కాకినాడ, ఫిబ్రవరి 8— ఢిల్లీలో ఫిబ్రవరి 16 వ తేదీ నుంచి జరిగే 22 వ అఖిలభారత కబడ్డీ పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఈ కిందివారు ఎన్నికైనారు :

మేనేజరు : శ్రీ ఎస్. భాషా; శ్రీ ఆర్. విశ్వేశ్వరరావు (కోచ్), శ్రీ ఎం. చంద్రారెడ్డి (రిఫరీ).

ప్లేయర్స్ : శ్రీయుతులు కుంభా నాగేశ్వరరావు (కెప్టెన్), ఎ. అప్పారావు (వైస్—కెప్టెన్), దివర ప్రభాకరరావు, ఎస్. నస్రూనాహెచ్, బొర్రా నాగేశ్వరరావు, అమంచి లక్ష్మీనారాయణ, ఎం.ఆర్. కె. మూర్తి, కె. రంగారావు, కొంటి హనుమంతరావు, సిహెచ్. శ్రీనివాసరావు, వి. అశోక్‌కుమార్, వి. వెంకటరామరాజు, పి ఎస్.జె ఎస్. ప్రసాద్, డి.ఎస్. వర ప్రసాదరావు, సి.హెచ్. రామకృష్ణా (పి. ఇటి), కె.

ఆదివారం అనుబంధం

కూచిపూడి నృత్యరీతి సాధించిన ప్రగతి

"ఇదిగో విశ్వమోహిని. ఇది యే లావణ్య మోహిని – చెదరనియ్యెద చెరకు జారించుచు యెదపై అలవోక అలకోక వొత్తుచు..." అని అడుతూ పాడుతూ నర్తించే విశ్వమోహిని స్టేజిపైనగల దేవదానవులకేకాక, స్టేజీముందుగల కళాహృదయులకు సయితం ఎంతో మనోరంజనం కలిగించింది.

దీనికి కారణం ఒక మాటలో "టీమ్ వర్క్" అని చెప్పాలి కాదంటే ఈ యక్షగానం వ్రాసిన మహాకవి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి అని. దానికి సంగీతం కూర్చిన శ్రీ బాలాంత్రపు రజనీకాంతారావని, నృత్యాన్ని కూర్చిన శ్రీ వెంటి చిన్న సత్యమని – నృత్యం చేసిన కుమారి శోభా నాయుడని అమె ముఖ కవళికలలో మెరిసిన భావమని, అమె ఎదచాలనంలో వెలసిన వేగమని–ఇంకా ఎన్నో చెప్పవలసి వుంటుంది.

తొలుత, ఈ "క్షీరసాగరమథన"మనే రూపకాన్ని శ్రీ కృష్ణశాస్త్రి రేడియోకోసం వ్రాశారు. అటు తర్వాత, 1961లో–కూచిపూడిలోని సిద్ధేంద్ర కళా క్షేత్రంలో ప్రసిద్ధి నాట్యాచార్యులు శ్రీ చింతా కృష్ణమూర్తి ప్రిన్సిపాల్‌గావున్న రోజులలో అక్కడ ప్రదర్శింపవగోరి, ఈ రూపకానికి నృత్యం కూర్చవలసిందిగా ప్రఖ్యాత నర్తకుడు, నాట్యాచార్యుడు శ్రీ వెంటి చినసత్యంకు అప్పగించారు. మొట్టమొదటి ప్రదర్శనలో విశ్వమోహినిగా యామినీ కృష్ణమూర్తి ధన్యంతరిగా, మహావిష్ణువుగా శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ మొదలగువారు పాల్గొన్నారు.

పిదప శ్రీ సత్యం ఈ రూపకాన్ని 1978 లో తిరిగి చెన్నపట్టి మద్రాసులో ఒక ప్రదర్శన ఇచ్చారు. సుమారు 30 మంది కళాకారులు పాల్గొనే ఈ యక్షగానం ఇంత వరకు మొన్న రవీంద్ర భారతిలో ఇచ్చిన ప్రదర్శనను కలుపుకొని – తొమ్మిదిసార్లు ప్రదర్శించడం జరిగింది.

"క్షీరసాగర మథనం" చిందిన అమృతం

అసలు కథ–దేవ దానవుల మధ్య చెలరేగిన యుద్ధంలో దేవతలు ఓడిపోవడం జరుగుతున్నదని, దేవతల పక్షాన ఇంద్రుడు శ్రీ మహావిష్ణువుకు నివేదించడం, ప్రస్తుతం దానవుల సహాయ సహకారాలను అర్థించి అమృతాన్ని సాధించవలసిందిగా – పాల సముద్రమలో మందరగిరి వేసి, వాసుకిని తాడుగా చేసుకుని దేవదానవులు కలిసి చిలికిన అమృతం లభిస్తుందని. ఆ అమృత పానంతో వారికష్టాలు, కడగండ్లు గట్టెక్కునని–శ్రీ మహావిష్ణువు దేవతలకు ఇచ్చిన సలహాతో ప్రారంభింపబడి, ఆ మేరకు అది సాగిసాగి, చివరకి, విశ్వమోహిని చేతిమీదుగా అమృతం దేవతలపాలు కావడం. అసలు కిటుకు దానవులు కవిపెట్టే వేళకు విశ్వమోహిని శ్రీ మహావిష్ణువుగా తన విశ్వరూపాన్ని సాక్షాత్కరింపజేయడంతో కథ ముగుస్తుంది.

శ్రీ వెంటి చినసత్యం కనుసన్నలలో ఈ 'క్షీరసాగరమథనం" చిందిన అమృతం ఇదివరలో ఆయన కూర్చిన "మేనక–విశ్వామిత్ర', "శకుంతలం" ఇత్యాది యక్షగానాలకు ఏమాత్రం తీసిపోనిది ఇందులో శివుడిగా శ్రీ చిన సత్యం చూపిన ముద్రలు ధన్యంతరిగా, మహావిష్ణువుగా శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ మొదలగువారు పాల్గొన్నారు.

పిదప శ్రీ సత్యం ఈ రూపకాన్ని 1978 లో తిరిగి చెన్నపట్టి మద్రాసులో ఒక ప్రదర్శన ఇచ్చారు. సుమారు 30 మంది కళాకారులు పాల్గొనే ఈ యక్షగానం ఇంత వరకు మొన్న రవీంద్ర భారతిలో ఇచ్చిన ప్రదర్శనను కలుపుకొని – తొమ్మిదిసార్లు ప్రదర్శించడం జరిగింది.

"క్షీరసాగర మథనం" చిందిన అమృతం

అసలు కథ–దేవ దానవుల మధ్య చెలరేగిన యుద్ధంలో దేవతలు ఓడిపోవడం జరుగుతున్నదని, దేవతల పక్షాన ఇంద్రుడు శ్రీ మహావిష్ణువుకు నివేదించడం, ప్రస్తుతం దానవుల సహాయ సహకారాలను అర్థించి అమృతాన్ని సాధించవలసిందిగా – పాల సముద్రమలో మందరగిరి వేసి, వాసుకిని తాడుగా చేసుకుని దేవదానవులు కలిసి చిలికిన అమృతం లభిస్తుందని. ఆ అమృత పానంతో వారికష్టాలు, కడగండ్లు గట్టెక్కునని–శ్రీ మహావిష్ణువు దేవతలకు ఇచ్చిన సలహాతో ప్రారంభింపబడి, ఆ మేరకు అది సాగిసాగి, చివరకి, విశ్వమోహిని చేతిమీదుగా అమృతం దేవతలపాలు కావడం. అసలు కిటుకు దానవులు కవిపెట్టే వేళకు విశ్వమోహిని శ్రీ మహావిష్ణువుగా తన విశ్వరూపాన్ని సాక్షాత్కరింపజేయడంతో కథ ముగుస్తుంది.

శ్రీ వెంటి చినసత్యం కనుసన్నలలో ఈ 'క్షీరసాగరమథనం" చిందిన అమృతం ఇదివరలో ఆయన కూర్చిన "మేనక–విశ్వామిత్ర', "శకుంతలం" ఇత్యాది యక్షగానాలకు ఏమాత్రం తీసిపోనిది ఇందులో శివుడిగా శ్రీ చిన సత్యం చూపిన ముద్రలు ధన్యంతరిగా, మహావిష్ణువుగా శ్రీ కామదేవ్ చేసిన నర్తనం బలిష్ఠవర్తిగా శ్రీ యస్. ఆర్. రాజు నర్తనం కూడా ప్రశంసింపదగినది.

* * *

ఈ కార్యక్రమం పందిర్యంగా హైదరాబాద్‌కు వచ్చిన శ్రీ వెంటి చినసత్యంతో ఇషాగోష్ఠిగా మాట్లాడే అవకాశం నాకు లభించింది ఆ గోష్ఠిలో దొర్లిన అంశాలనే ఇక్కడ పొందుపరిచాను

కూచిపూడి నృత్యవైశిష్ట్యం

కూచిపూడి నృత్యవైశిష్ట్యం, విన్నాణం అఖిల ప్రపంచం హర్షించాలి అరోజు తప్పకుండా వస్తుంది దానికొసం మనం శాస్త్రీయనృత్యాన్ని బాగా ప్రచారంలోకి తీసుకురావాలి. భరతనాట్యంవలె కూచిపూడి నృత్యవైభవం వెనోళ్ళ కీర్తించబడాలి. కూచిపూడి నృత్యం కచ్చితంగా శాస్త్రీయ నృత్యమని నేను నిరూపిస్తాను. కిడాంబి, మనది చాలా ప్రాచీనమైన నృత్యం. 2 500 సంవత్సరాల క్రితం అభినవగుప్తుడు నాట్య శాస్త్రానికి భాష్యం వ్రాశాడు. అయినా ఇంకా మనం నాట్యరంగంలో తలెత్తుకుని తిరగలేకపోతున్నాము ఎందుకు? మన ప్రేక్షకులు సయితం తమకు తెలియని ముద్రలను అడిగి తెలుసుకోడానికి ప్రయత్నించాలి తెలిసినవాటిని తోటివారికి చెప్పాలి. ఇదొక ఒకరకమైన ప్రచారం

కథకళి భరత నాట్యం ఇత్యాదులు ఇలాగే అయా ప్రాంతాలలో సామాన్య ప్రజానీకంలో కి పోలేదా? దేశ దేశాలలో స్థిరంచబడలేదా?

అందుకే నాకిప్పుడిప్పుడు ఈ కళారాధకులతోనే, ఈ కూచిపూడి నృత్యాన్ని మహోన్నతంగా ప్రచారం చేయడానికి వినియోగిస్తానని చినసత్యం ఎంతో ఉద్వేగంతో చెప్పారు.

కళ, కడుపు కోసమా?

కళ కేవలం కడుపు కోసం ఎంత మాత్రం కాదు. ఒకవేళ అయితే–కడుపు నిండడమే చాలామందికి ధ్యేయమవుతుంది గాని కళ పండడం కాదు. నిజానికి నేడు ప్రముఖులుగా చెప్పుకోబడుతున్న చాలా మంది కళను కళగా, ఉన్నతంగా ఆరాధించడం లేదనే చెప్పాలి వారు కూచిపూడి నాట్యం పేరుతో శిష్యులకు మనిషూని మారేడుకాయలు చేస్తున్నారు. ప్రదర్శించే దగ్గరే అడుసులో కాలేస్తున్నారు. కొంత మంది దగ్గర నాలుగైదు సంవత్సరాలు నేర్చుకున్నా, ఆ వాణీతో వారికి 'ఆ, ఆలు' సయితం రావడం లేదు అంటే వారు సరిగా నేర్చడం లేదు. ఇది చాలా విచారకరమైన విషయం, ఇలాంటి వ్యక్తులు వున్నారు కాబట్టి మన కూచిపూడి నృత్య వైభవం దేశదేశాలలో మారుమోగాలంటే చాలా సమయం పేరుకుంటుందన్నారు శ్రీ చినసత్యం

విదేశ పర్యటనలు, ప్రదర్శనలు

మద్రాసు రాష్ట్రంలోని ప్రతి సభలోనే కాక, భారతదేశంలోని అనేక ముఖ్య పట్టణాలలోనే కాక ఇతర దేశాలెన్నింటిలోనో తమ శిష్యులచే శ్రీ చినసత్యం ప్రదర్శన లిప్పించారు, ప్రశంసలు పొందారు. 1971 లో బర్మా పాండంలో తమ శిష్యుడు శ్రీ కామదేవ్‌తో కలిసి రెండుమాసాలపాటు ప్రదర్శనలిచ్చారు. పిదప, లండన్‌లో నినీ తార హేమ మాలినితో కలిసి వెళ్ళి ప్రదర్శన లిచ్చారు. అటు తర్వాత– తమ శిష్యురాలు కుమారి శోభానాయుడును తీసుకుని దక్షిణ అమెరికాలో ఒకటి మాసాల పాటు నృత్య ప్రదర్శన లిచ్చివచ్చారు జార్జిటౌన్, వెనిజులా, మెక్సికో, క్యూబా, ఇటలీ, టునీషియా, స్పెయిన్ మొదలగుచోట్ల తామిచ్చిన కూచిపూడి నృత్య ప్రదర్శనలన్నట్లు ప్రేక్షకులు చూపిన అదరాభిమానాలు అనన్యసామాన్యమైనవిగా ఆయన అభివర్ణించారు

రానున్న రచన

భారతీయ నృత్యాలపై ఎంతో పరిశోధన ఫలితంగా రూపొందించినట్లు చెప్పుకోబడుతున్న, ప్రపంచ స్థాయిలో బాగా కొనుగోలు చేయబడి, గుర్తింపు లభించిన భారత ఎక్స్‌పోర్ట్ కల్చరల్ అడ్వయిజర్ శ్రీమతి కపిలవాత్స్యాయన వ్రాసిన గ్రంథంలో కూచిపూడి నృత్యాన్ని శాస్త్రీయ నృత్యం కాదని పేర్కొన్నారు

ఆమె ఇటీవల మద్రాసు వచ్చినప్పుడు మాఅకాడెమీలో కొన్నిప్రదర్శనలుచూపాను ఆమె ఎంతో అబ్బురపడింది, ఆశ్చర్యపడింది కూచిపూడి నృత్యం కాను శాస్త్రీయ నృత్యం కాదని వ్రాయడానికి బలమైన కారణం–ఉన్నతమైన కళా విలువలతో కూడిన కూచిపూడి నృత్య ప్రదర్శన తాను చూడకపోయిడమేనని అన్నారు కూచిపూడి నృత్యంలోని శాస్త్రీయతను–మధురిమను, స్వచ్ఛతను, ఉన్నతిని తాను ఇప్పుడు గ్రహించానని అన్నారు. ఆమె పలహారేళకు నేను ప్రస్తుతం కూచిపూడి నాట్య వైశిష్ట్యాన్ని తెలిపే గ్రంథ రచనకు పూనుకొన్నాను. అందులో వెయ్యికిపైగా రేఖాచిత్రాలు కూడా వుంటాయి త్వరలో వెలువడే మొదటి అధ్యాయానికి శ్రీమతి కపిలవాత్స్యాయన తొలిపలుకు వ్రాస్తానన్నారని వెల్లడించారు శ్రీ చినసత్యం.

గురువులు: శిష్యులు

శ్రీ చినసత్యానికి గురువులు శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, శ్రీ తాడేపల్లి పేరయ్య శాస్త్రి, శ్రీ వెంటి సత్యం.

ఇంతవరకు కూచిపూడి నృత్యాన్ని శ్రీ చినసత్యం దగ్గర సమగ్రంగా నేర్చుకున్నవారు దాదాపుఇరవై మందివుంటారు. ఇక, ప్రస్తుతం–ఇప్పుడిప్పుడే నేర్చుకుంటున్నవారు సగం నేర్చుకున్నవారు. అంతో ఇంతో నేర్చుకుని పోయినవారు చాలామంది వున్నారు.

"వారి కృషి: నా ముద్ర"

భరతముని నాట్య శాస్త్రం ఆధారంగా కూచిపూడి నృత్యాన్ని శ్రీ చినసత్యం నేర్పిస్తున్నారు. "నాశిష్యులనురూపొందించిన తీరులో వారిని సానపట్టి మెరుగులు దిద్దిన రీతిలో – నా ముద్ర వుంటుంది దానికి తోడు వారి కృషి కూడా వుండకపోదు నా శిష్యులలో చురుకుదనం వున్న వారికి ఎక్కువ ప్రాధాన్యత నిస్తాను. అక్కడ సగం, ఇక్కడ సగం కాక, నాదగ్గరే తొలినుంచి నేర్చుకునేవారికి, గజిబిజి పడకుండా, అవసరమైనంత అపురూపంలో, నేను వాంఛించే నాదాణీలో రాణించే అవకాశం వుంది అన్నారు శ్రీ చినసత్యం.

కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ

ఎన్నెండు సంవత్సరాల క్రితం మద్రాసులో కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ స్థాపించి శ్రీ వెంటిచినసత్యం నృత్యభారతికి ఎంతో సేవ చేస్తున్నారు అంతకుముందుకూడాఅనేక నృత్యప్రదర్శన లిచ్చారు. ఈ అకాడమికి ఉపాధ్యక్షుల నేరణ ఇత్యాదులకోసం ప్రత్యేకంగా ప్రఖ్యాత సినీతారలు–వైజయంతిమాల, హేమమాలిని, వాణిశ్రీ ఇత్యాదులు నృత్యప్రదర్శనలు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. అయితే, నృత్య ప్రదర్శనలు ఈ జనవరిలో జరగవలసి వున్నాయి గవి. ఈ సంవత్సరాంతంలోగా, వారందరికి అనువైన సమయం నిర్ణయించి తప్పకుండా ఆ ప్రదర్శనలు నిర్వహిస్తామని శ్రీ చినసత్యం చెప్పారు.

ఒకే కాలంలో, దేశంలో గొప్ప నర్తకులుగా పేరుప్రఖ్యాతులు సంపాదించిన పలువురు ప్రసిద్ధ నర్తకిమణులకు ఒకానొక బాణీ నృత్యంలో శిక్ష ప్రతిష్ఠగా చెప్పకూడుతున్నవారికి– గురువు ఒక్కడే కావడం ఎక్కడోగాని మనం చూడలేని విశేషం.

హేమాహేమీలు– యామినీ హేమలు

అందుకే–యామినీ కృష్ణమూర్తి, హేమమాలిని, రీటా దేవి వైజయంతిమాల, చంద్రకళ, రత్నపావ, పద్మ, శోభా నాయుడు ఇత్యాది అనేకమంది ప్రఖ్యాత నర్తకీమణులకు కూచిపూడి నృత్యం నేర్పిన గురువుగా, ఒకవడిగా శ్రీ వెంటి చినసత్యం ఆంధ్రదేశానికే కాదు, అఖిల నృత్య ప్రపంచానికే గర్వకారకుడు

—టి. ఉదయవర్మ

"క్షీరసాగర మథనం" లో ఒక రసవత్తర సన్నివేశం

స్థూలకాయం తగ్గడం ఎలా?

35 సంవత్సరాల భీమారావు పదిహేను రోజులు ఆసుపత్రిలో వున్నాడు ఎత్తు అయిదు అడుగుల నాలుగు అంగుళాలయితే, బరువు 190 పౌనులు వున్నాడు. నడిస్తే, మెట్లు ఎక్కితే గుండెనొప్పి. ఆయాసం వస్తుంటాయని చెప్పాడు. పరీక్ష చేస్తే గుండెనొప్పికి సంబంధించిన లక్షణాలు, రక్తపోటుకూడా వున్నాయి శారీరకంగా ఎక్కువ శ్రమలేకుండా ఎప్పుడూ కొట్లో కూర్చునే వృత్తి భీమారావుది

అతని ఆహారపు అలవాట్లను గురించి అతని బంధువులను అడిగాను. ఉదయమే ఎనిమిది ఇడ్లీలు, వాటిలో ఎక్కువ నెయ్యి వేసుకొని తినేవాడట అదికాక నాలుగు అట్లు కూడా తిని కొట్టుకు వెళ్ళే వాడు. పన్నెండు గంటలకు వచ్చి భోజనం చేసేవాడు. మాంసం, కోడి గ్రుడ్డు, వెన్న, మీగడ తీపి వస్తువులు మితిమీరి తినేవాడట. మళ్ళీ సాయంత్రం లోపల స్నేహితులతో రెండు మూడుసార్లు హోటలుకుపోయి టిఫిన్ చేసేవాడట. ఇంటికి కొట్టు కొద్ది దూరంలోనేవున్నా, నడిచివెళ్ళకుండా, రిక్షాలోనే వెళ్ళేవాడు. వ్యాయామం, నడక, అతనికి అలవాటు లేవు. ఈ విధంగా జీవితాన్ని గడిపిన అతనికి, స్థూలకాయం రావడంలోను, దానివల్ల కలిగే వ్యాధులలో బాధపడడంలోను ఆశ్చర్యంలేదు.

స్థూలకాయానికి, వంశపారంపర్యమైన, వృత్తిసంబంధమైన, మానసిక సంబంధమైన, వినాశగ్రంథులకు సంబంధించిన కారణాలు అనేకంవున్నా, వీటన్నిటికి మూల కారణం మితిమీరిన కేలరీలను తినకోవడమే. చాలామంది స్థూలకాయులు ఆశ్చర్యజీయంగా కనబడడానికి లావు తగ్గాలని చూస్తారేగాని, అదికబరువు వుండడంవలన కలిగే అనర్థాలు వారికి అంగగా తెలియనుగుండెపోటు, అధిక రక్తపుపోటు, మధుమేహం మున్నగు వ్యాధులు స్థూలకాయులకు రావడానికి ఎక్కువ అవకాశాలు వున్నాయి.

కొన్ని వినాశ గ్రంథుల వ్యాధులవల్ల స్థూలకాయం వచ్చే అవకాశం వున్నా అది చాలా అరుదు. మితిమీరి భుజించడమే వివరీతమైన బరువుకు ప్రధాన కారణం. ఎంత ఎక్కువ భుజించినా, లావెక్కనివారు చాలా తక్కువ సంఖ్యలోనే వుంటారు. శరీరానికి అవసరమైన వాటికంటే ఎక్కువ కేలరీలు తీసుకుంటే, అవి క్రొవ్వు పదార్థాలుగా మారి చర్మక్రింద పేరుకోవడం జరుగుతుంది.

బరువు తగ్గాలంటే ఎక్కువ కేలరీలను కలిగివున్న పదార్థాలు ఉదాహరణకు తీపి వస్తువులు, దుంపకూరలు, నెయ్యి, వెన్న, మీగడ, మద్యం, క్రొవ్వువున్న మాంసాహారం, గ్రుడ్డులోని పచ్చసొనవంటి వాటిని మానాలి. పరి అన్నం, లేక గోధుమను పరిమితంగా (ఉదాహరణకు మూడు కాఫీ కప్పుల పరిమాణంగల అన్నం లేదా ఐదు చపాతీలు) భుజించాలి. కోడిమాంసం, గ్రుడ్డులోని తెల్లసొన, చేప, వాలు మున్నగునవి తీసుకోవచ్చు. ఎండ్లను వాటి రుండా వ్యాయామం మాత్రంచేస్తే ఫలితం కనబడదు సరిగదా వ్యాయామంవల్ల మరింత అలసిపోగుతుంది. అలా కాకుండా మితాహారం భుజిస్తూ, సక్రమమైన రోజువారీ వ్యాయామం (ఉదా — వేగమైన నడక) చేస్తుంటే, మంచి ఫలితాలు కనబడతాయి. బరువు తగ్గదలచుకొన్న వ్యక్తి, కఠినమైన ఆహార నియమాలతో స్వల్పకాలంలో ఎక్కువ బరువు తగ్గడానికి ప్రయత్నించకూడదు బరువు విదానంగాను, క్రమక్రమంగా తగ్గేటట్లుగాను జాగ్రత్త వహించాలి స్థూలకాయం వంశపారంపర్యంగా రావచ్చు అట్టి కుటుంబాలలోనివారు చిన్నతనం నుంచే మితంగా భుజించడం అలవాటు చేసుకోవాలి. 25 సంవత్సరాలు దాటిన ప్రతివారు కేలరీలను పరిమితంగా తీసుకోవాలి. మితిమీరి భుజించడంవల్ల గుండెపోటు, రక్తపు పోటు మధుమేహం మొదలగు వ్యాధులు వచ్చే అవకాశం వున్నందున, "లగ్గించి భుజించు! ఎక్కువకాలం జీవించు" అనేది మంచిసూక్తి నేటి నాగరిక సమాజంలో ముఖ్యంగా మధ్యతరగతి పైతరగతి ప్రజలలో శారీరక శ్రమ ఎక్కువలేకుండా మానసిక శ్రమతోకూడిన వృత్తులలో సతమతమవుతున్నవారందరికి మితాహారమే శరణ్యం.

శారీరక శ్రమ ఎక్కువగా చేసే కార్మికులకి సగటున 2200 నుంచి 2400 కేలరీలు అవసరమవుతుంది, శారీరశ్రమలేని వృత్తులలోనివారికి (ఆఫీసర్లు, లాయర్లు, డాక్టర్లు, వ్యాపారులు, క్లర్కులు, ఉపాధ్యాయులు మొదలగువారికి) తక్కువ కేలరీలు చాలు 60 కిలోల బరువు ఉన్న వ్యక్తికి 60 × 30 (1800) కేలరీలు చాలు స్థూలకాయుడైన వ్యక్తి కిలోకు 25 కేలరీల చొప్పున లెక్కకట్టి, ఆ విధంగా భుజించాలి అన్నం, గోధుమ మొదలైన పిండి పదార్థాలు. మాంసకృత్తులు 1 గ్రాముకు 4.1 కేలరీలు ఇస్తాయి ఒక గ్రాము క్రొవ్వు పదార్థం 9.3 కేలరీలను లభింపజేస్తుంది స్థూలకాయులకు సుమారు 1200 నుంచి 1500 కేలరీల ఆహారం ఎటిపోషంది డాక్టర్ సలహాతో, దృఢమైన దీక్షతో ఆహార నియమాలను పాటించితే స్థూలకాయాన్ని తగ్గించుకోవచ్చు

—"కారుణ్య"

డాక్టరుగారి డైరీ

క్రితం సంవత్సరంలో ఖరీఫ్ పరిపంట కార్యక్రమం ఎన్నో సమస్యలను ఎదుర్కొనవలసివచ్చింది. వర్షాభావ పరిస్థితులు, విద్యుద్శక్తి సరఫరాలో అంతరాయం. ఇంధనతైలాల ధరలలోవివరీతమైన పెరుగుదల, క్రిమినాశక ఔషధాల ధరల పెరుగుదల, రసాయనిక ఎరువులకొరత, వరదలు మొదలైనవి పరిపంట తగ్గుదలకు కారణమైనాయి. అందుచేతనే ప్రస్తుతపు రబీ, వేసవి పరి ఉత్పత్తి కార్యక్రమాన్ని మరింత పట్టుదలతో చేపట్టి కడచిన పరిపంటలోపాన్ని పూరించవలసి వుంటుంది.

కృష్ణా, గోదావరి నదుల డెల్టాలలో నీటిపారుదల వసతివున్న భూములలో ఈ అధికోత్పత్తి లక్ష్యాన్ని విదిగా సాధించవలసివున్నది. ఆంధ్రప్రదేశ్‌లో దాళ్వావరి ఉత్పత్తులు ఫిబ్రవరికి బదులుగా అంతకు ముందు డిసెంబరు నెలలోనే పూర్తిచేయడంవల్ల ఎక్కువపంటను పండించడానికి అవకాశం కలిగింది. సాధారణంగా కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు ఖరీఫ్ పరిపంటను కోసిన తరువాత సుమారు మూడు నెలలకు ఫిబ్రవరిమాసంలో దాళ్వాపంటను ఊర్చేవారు.

పరంపరాగతంగా వస్తున్న ఈ పద్ధతి స్థానిక వరిరకాలకు అనువుగా వుండేది

అయితే, ఈ వరి రకాలు తక్కువ పిలకలుపెట్టి, అగ్గి తెగులుకు తరచులోనయ్యేవి ఈ రకాలను డిసెంబరు, జనవరి నెలలలో ఊడ్చినట్టయితే, అవ్వటి శీతల పరిస్థితుల వల్ల శీఘ్రంగా ఎదిగేసికాదు. అంతేకాక, కాండముదొలుపు పురుగుల దాడికి ఇవి లోనయ్యేవి అందుచేతనే ఈ వరి రకాలను రైతులు ఫిబ్రవరి మాసంలో ఊడ్చి మే నెలలో కోసేవారు. పంట కోతకువచ్చే ఈ పరిమితకాలంలో ఎక్కువ పంటలు పండేవి కావు ఈ సమయంలో నీటిఎద్దడి కాండం దొలిచే పురుగులకు పంటలో నగుట, తక్కువ పంటలకు కారణమయ్యేవి.

తెగుళ్ళు, చీడల నివారణ

అయితే, ఎక్కువ పిలకలుపెట్టి క్రిమినాశక ఔషధాలద్వారా కాండాన్ని తొలిచే పురుగులబారినుంచి రక్షణ కల్పించడంలో ఎక్కువ పంటనిచ్చే వరిరకాలను రైతులు పరిపిగా పండించనారంభించారు. అందుచేతనే, ఈనాడు మార్చి నెలకు ముందుగా "జయ" లేక "సోనా" వంటి వరి రకాలను ఎక్కువ పంటలను పండించగలుగుతున్నారు రబీ ఋతువులో పరిపిపండించే భూమి విస్తీర్ణంకూడా బాగా పెరిగింది ఎక్కువ గోదావరిజిల్లాలో పరిపంటపై జరిపిన పరిశీలనల ఫలితంగానే ఇది సాధ్యమైనది.

రబీపంటకు ఉపయోగించే వరిరకాలు నారుమడిదశలో వరికాండాన్ని తొలిచే పురుగునుంచి, మిడతలనుంచి తట్టుకొనగలగాలి పొట్టి వరిరకాలు సాధారణంగా దీనికి అనువైనవి నారుమడిలోను ఊడ్చిన కొద్దిరోజుల తరువాత ఒకటి, రెండు పర్యాయాలు క్రిమినాశక ఔషధాలను చల్లడం వల్ల చౌకలో వరికాండాన్ని తొలిచే పురుగుల దారినుంచి పంటనురక్షించవచ్చు. అగ్గి తెగులుకు లోనుకాని "సోనా" బిఇటి–2354 రకాలను పండించడం మంచిది. ఈ తెగులు విస్తృతంగా వ్యాపించిన ప్రాంతాలలో 'జయ' బిఇటి–1444 'రకాలను వేయవచ్చు. ఊడ్చిన 30 నుంచి 40 రోజుల ప్రాంతంలో వరిమొక్కలు మిడతలవారికి లోనుకాకుండా వాటి మొదళ్ళు కదులునట్లు వరినలమధ్య నడిచి మిడతలు కాండంనుంచి రసాన్ని పీల్చకుండా చేయాలి అటు తరువాత కాండపు మొదళ్ళు తడినేటట్లు క్రిమినాశక ఔషధాన్ని చల్లాలి. ఉడ్చిన 50 నుంచి 60 రోజుల ప్రాంతంలో వరిచేనును జాగ్రత్తగా పరిశీలించి అవసరమైనట్టయితే మిడతల బారినుంచి కాపాడడానికి ఒక పర్యాయం క్రిమినాశక ఔషధాన్ని చల్లాలి.

రసాయనిక ఎరువులు మామూలుగా దొరికే రోజులలోనే వాటి ఖరీదు రైతులకు అందుబాటులోవుండదు. అవి అంతకష్టంపై లభించే ఈ రోజులలో రైతులకు రసాయనిక ఎరువులు లభించడం మరింతకష్టం. ఎక్కువ పంటలనిచ్చే వరిరకాలకు ఎక్కువ రసాయనిక ఎరువు కావలెననే అభిప్రాయం సరియైనదికాదు. అందుచేతనే, తగిన వ్యవసాయ పద్ధతులను అవలంబించి నట్టయితే, ఎక్కువ పంటనిచ్చే వరి రకాలు తక్కువ రసాయనిక ఎరువులను ఉపయోగించినా, మామూలు రకాలకంటె ఎక్కువ పంటనే ఇస్తాయి.

రసాయనిక ఎరువులు లభించడం కష్టమైన ఈ రోజులలో సోనా, జయ, విజయ బిఇటి–2254, బిఆర్–8 రకాలను పండించడం మరింత ముఖ్యం. పైన పేర్కొన్నట్టు సరియైన వ్యవసాయ పద్ధతులను అవలంబించడం రసాయనిక ఎరువులను పాత పద్ధతిలో కాక. పరిమితంగా ఉపయోగించడం ఈనాడు ఎరువుల కరవు సమయంలో ప్రతి రైతు అవలంబించవలసిన పద్ధతులు.

దమ్ము సమయంలో రసాయనిక ఎరువులను ఉపయోగించడం ఎక్కువ ఖర్చులో కూడిన పని దీనికి బదులుగా 10 × 10 సెం మీ లేక 15 × 15 సెం మి, దూరంలో ప్రతి కుదురుకు ఒకటి లేక రెండు బలిష్టమైన నారు మొక్కలను ఉపయోగించడంవల్ల మంచి ఫలితాలు లభించాయి. నారుమడిని ఎల్లగా దున్నడంవల్ల బలిష్టమయిన నారుమొక్కలు లభిస్తాయి ఈ నారుమడి అయిదు సెం. మీ లోతుకు మించకుండా పైపైనే నాటాలి. వరిమొక్కలు పిలకలు పెట్టే సమయంలో అయిదు నుంచి ఎదు సెంటిమీటర్లు లోతు మించకుండా వరిచేనులో నీరు వుండాలి దీనివల్ల బాగా పిలకలు పెట్టడానికి అవకాశం వుంటుంది, వరి నారును ఊడ్చిన 30 నుంచి 40 రోజులలో ఒక పర్యాయం హెక్టారుకు 40 నుంచి 50 కి.గ్రా. నత్రజని నిచ్చే ఎరువును చల్లడంవల్ల ఎంతో మంచి ఫలితాలు లభించాయి. అనగా, ఒత్తుగా ఊడ్చిన చేనులో స్థానికంగా లభించే భూసారాన్ని పూర్తిగా గ్రహించే వరివేళ్ళు వ్యాపించుతాయి ఇక్కగ్రహించడానికి నత్రజని అంతగా లభించని సమయంలో పైన పేర్కొన్నట్టు నత్రజని ఎరువును ఒకే పర్యాయం సరఫరా చేయడంవల్ల మంచి ఫలితాలు లభించాయి, దీనికి సంబంధించిన పరిశీలనలు పరిశోధనాక్షేత్రాలలో మాత్రమే కాక, రైతుల పొలాలలో కూడా కొనసాగింపగా మంచి ఫలితం లభించాయి

పైన పేర్కొన్న మేలైన వరి రకాలను ఉపయోగించినప్పుడు నత్రజని ఎరువును అసలు వాడకపోయినా, సరియైన వ్యవసాయ పద్ధతులను అవలంబించి పేర్కొనబడిన మూడు నుంచి నాలుగు టన్నుల ఎంటను రైతులు పండించగలిగారు. అందుచేతనే, రసాయనిక ఎరువులు లేకపోయినా, రైతులు సరియైన వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఎక్కువ ఖర్చు లేకుండా మంచి పంటలు పండించవచ్చు.

పాడిపంటలు

రబీ, వేసవి వరిరకాలు

డాక్టర్ ఎస్. వి. ఎస్. శాస్త్రి

వల్ల చౌకలో వరికాండాన్ని తొలిచే పురుగుల దారినుంచి పంటనురక్షించవచ్చు. అగ్గి తెగులుకులోనుకాని "సోనా" బిఇటి–2354 రకాలను పండించడం మంచిది. ఈ తెగులు విస్తృతంగా వ్యాపించిన ప్రాంతాలలో 'జయ' బిఇటి–1444 'రకాలను వేయవచ్చు. ఊడ్చిన 30 నుంచి 40 రోజుల ప్రాంతంలో వరిమొక్కలు మిడతలవారికి లోనుకాకుండా వాటి మొదళ్ళు కదులునట్లు వరినలమధ్య నడిచి మిడతలు కాండంనుంచి రసాన్ని పీల్చకుండా చేయాలి అటు తరువాత కాండపు మొదళ్ళు తడినేటట్లు క్రిమినాశక ఔషధాన్ని చల్లాలి. ఉడ్చిన 50 నుంచి 60 రోజుల ప్రాంతంలో వరిచేనును జాగ్రత్తగా పరిశీలించి అవసరమైనట్టయితే మిడతల బారినుంచి కాపాడడానికి ఒక పర్యాయం క్రిమినాశక ఔషధాన్ని చల్లాలి.

రసాయనిక ఎరువులు మామూలుగా దొరికే రోజులలోనే వాటి ఖరీదు రైతులకు అందుబాటులోవుండదు. అవి అంతకష్టంపై లభించే ఈ రోజులలో రైతులకు రసాయనిక ఎరువులు లభించడం మరింతకష్టం. ఎక్కువ పంటలనిచ్చే వరిరకాలకు ఎక్కువ రసాయనిక ఎరువు కావలెననే అభిప్రాయం సరియైనదికాదు. అందుచేతనే, తగిన వ్యవసాయ పద్ధతులను అవలంబించి నట్టయితే, ఎక్కువ పంటనిచ్చే వరి రకాలు తక్కువ రసాయనిక ఎరువులను ఉపయోగించినా, మామూలు రకాలకంటె ఎక్కువ పంటనే ఇస్తాయి.

రసాయనిక ఎరువులు లభించడం కష్టమైన ఈ రోజులలో సోనా, జయ, విజయ బిఇటి–2254, బిఆర్–8 రకాలను పండించడం మరింత ముఖ్యం. పైన పేర్కొన్నట్టు సరియైన వ్యవసాయ పద్ధతులను అవలంబించడం రసాయనిక ఎరువులను పాత పద్ధతిలో కాక. పరిమితంగా ఉపయోగించడం ఈనాడు ఎరువుల కరవు సమయంలో ప్రతి రైతు అవలంబించవలసిన పద్ధతులు.

దమ్ము సమయంలో రసాయనిక ఎరువులను ఉపయోగించడం ఎక్కువ ఖర్చులో కూడిన పని దీనికి బదులుగా 10 × 10 సెం మీ లేక 15 × 15 సెం మి, దూరంలో ప్రతి కుదురుకు ఒకటి లేక రెండు బలిష్టమైన నారు మొక్కలను ఉపయోగించడంవల్ల మంచి ఫలితాలు లభించాయి. నారుమడిని ఎల్లగా దున్నడంవల్ల బలిష్టమయిన నారుమొక్కలు లభిస్తాయి ఈ నారుమడి అయిదు సెం. మీ లోతుకు మించకుండా పైపైనే నాటాలి. వరిమొక్కలు పిలకలు పెట్టే సమయంలో అయిదు నుంచి ఎదు సెంటిమీటర్లు లోతు మించకుండా వరిచేనులో నీరు వుండాలి దీనివల్ల బాగా పిలకలు పెట్టడానికి అవకాశం వుంటుంది, వరి నారును ఊడ్చిన 30 నుంచి 40 రోజులలో ఒక పర్యాయం హెక్టారుకు 40 నుంచి 50 కి.



"చిన్ననాటి కలలు"లో కృష్ణంరాజు, ప్రమిల, గుమ్మడి, రూప్సి

కథానాయకుని కథ

బ్రాహ్మణుడి వేషంలో వున్న రామ కౌంటర్ దగ్గర నిలబడి వుంటాడు.

"స్వచ్ఛమైన బ్రాహ్మడివేనా, మద్యం, మాంసంలాంటి చెడ్డ అలవాట్లేమైనా వున్నాయా!!"

"అబ్బే! అలాంటివి ఏమీలేవండి!"

"అహ! ఏమీలేదు! ఈ మధ్య ప్రతి వాడూ బ్రాహ్మణుడని చెప్పటం— బాటుగా మాంసం— చేపలు తినడం మామూలైపోయింది."

"రామ రామ నేను నిసలైన బ్రాహ్మణుడనండి."

"అలాగే కనబడుతున్నావనుకో. అది సరే. సర్వింగేకాదు—పిండి రుబ్బటంలాంటి పనులు వచ్చా!"

"మనం పుట్టపెరిగింది దాన్లో నేనండి."

"అయితే, మరింకేం తక్షణమే పనిలో చేరు...గబేళా వీడికి ఏవి పురమాయించు."

"అదృష్టవంతుణ్ణి సార్!!"

'నీ చాకచక్యం ఎనిలో చూపించవోయ్" ఈ సన్నివేశం తారకరామా పిక్చర్స్ వారి "కథానాయకుని కథ"లోనిది. దర్శకత్వం: డి. యోగానంద్, నిర్మాత: కె. వర ప్రసాదరావు.

మళయాళ చిత్రం 'ఉత్తరాయణం'

"కేన్స్"చలనచిత్రోత్సవంలో ప్రదర్శనకు ఎన్నిక

పాల్జాట్, ఫిబ్రవరి 8— కేన్స్ (స్విట్జర్లాండ్) అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రదర్శించడానికి మలయాళచిత్రం "ఉత్తరాయణం"ను భారత చలనచిత్ర ఆర్థిక సహాయసంస్థ ఎన్నిక చేసినట్ట చిత్రనిర్మాతల ప్రతినిధి ఒకరు చెప్పారు.

చిత్రానికి దర్శకత్వం వహించిన ప్రముఖ కారునిస్టు అరవిందన్‌ను కూడా ఈ ఉత్సవానికి ఆహ్వానించినట్టు అయన విన్న ఇక్కడ చెప్పారు.

చిత్రజ్యోతి

'పరివర్తన'

దర్శక-నిర్మాత శ్రీ హేమాంబరధరరావు నిర్మించిన చిత్రం 'పరివర్తన' మాదిరెడ్డి సులోచన కథ "అంతఃచూసిన అమాయ" ఆధారంగా నిర్మించబడిన చిత్రం ఇది. బిమిడిపాటి మాటలు, బలవతిరావు కూర్చిన బాణీలు హేమాంబధరరావు దర్శక ప్రతిభ చిత్రం ఆద్యంతాలు రసవత్తరంగా రూపొందడానికి దోహదం చేశాయి. ప్రధాన పాత్రలను కృష్ణంరాజు, లక్ష్మి, చంద్రమోహన్, శ్రీధర్, కాంచన, రాజబాబు, వండిరీరాయి, ప్రభాకరరెడ్డి, రాజి కొండలరావు పోషించారు.

ఆడదాని అదృష్టం

విశాల్ ప్రొడక్షన్స్ అండ్ కో వారి "ఆడదాని అదృష్టం" పూర్తయింది. ఫిబ్రవరిలో విజయా కంబైన్స్ ద్వారా ఆంధ్ర అంతటా విడుదలౌతుంది.

పాంకేతికవర్గం: సంగీతం: ఎస్. హనుమంతరావు రచన: రాజశ్రీ. ఛాయ: సత్యనారాయణ, కళ: నాగరాజన్, కూర్పు: మోహన్,

తారాగణం: చలం, రామకృష్ణ, చిట్టిబాబు, మిక్కిలినేని, సాక్షి రంగారావు, వై.వి. రాజు, కాశీనాథ్‌శాస్త్రి, కె.కె శర్మ, కేశవరావు, సుమ, మహత, గిరిజ, గౌరి, సీదు, జయమాలిని, జూనియర్ కాంచన ముఖ్యతారాగణం.

దర్శకుడు: జి.విశ్వనాథ్, శేషగిరిరావు

నవచిత్రా ఎంటర్ ప్రైజెస్ వారి ప్రొడక్షన్ నెం: 1

హీరో కృష్ణ కథానాయకుడుగా నటిస్తున్న ఈ చిత్రంలో ఇంకా చంద్రమోహన్, పద్మనాభం, కాంతారావు, రాజబాబు, త్యాగరాజు, జగ్గారావు, మాష్టర్ విశ్వేశ్వరరావు, మాష్టర్ రేలంగిబాబు, మాష్టర్ రామి, మంజుల, లత, అంజలీదేవి, పండరీబాయి మొదలగువారు నటిస్తున్నారు మాటలు: మహారథి, సంగీతం: సత్యం కెమెరా: వి. ఎస్.ఆర్. స్వామి, స్క్రీన్ ప్లే-దర్శకత్వం: ఎం. మల్లికార్జునరావు, విడుదల: నవయుగ.

"బాబు" లో వాణిశ్రీ, లక్ష్మి

చిత్ర సమీక్ష :— 'యశోదకృష్ణ'

శ్రీరామ, శ్రీకృష్ణ కథలవట్ల భారత దేశంలో ఎప్పటికీ అనంతంగా వుంటూనే వుంటుంది. ఈ కథలను నాటక రూపంలోనైనా, చలన చిత్ర రూపంలోనైనా ప్రజలు ఆదరిస్తూనే వుంటారు.

శ్రీకృష్ణ జననం, బాలకృష్ణుని లీలలు, కంస వధ మొదలైన ఘట్టాలు అందరికీ తెలిసినవే. అయితే, దర్శకుడు శ్రీ సి. ఎస్. రావు మన పురాణాలలోకుకువెళ్ళి, యశోద పూర్వజన్మ వృత్తాంతాన్ని సమగ్రంగా పరిశోధించి, కొత్త కొత్త వివరాలెన్నింటినో ఈ చిత్రంలో మనముందు పెట్టారు.

శ్రీ కృష్ణుడు బాల్యావస్థలో మాత్రమే యశోదకుద్ది వుండి, ఆ తదుపరి కన్న తల్లి దండ్రులైన దేవకి వసుదేవుల వద్దకు వెళ్లి తిరిగి యశోద ముఖం చూడకుండా వుండడానికి కారణ మేమిటి? బాల్యంలో కన్నతల్లి కంటె ఎక్కువగా తనను పెంచిన యశోదను తాను చేసుకున్న ఎనిమిది వివాహాలలో ఒక్క దానికైనా ఆహ్వానించక పోవడానికి కారణ మేమిటి? యశోద పూర్వజన్మ వృత్తాంత మేమిటి? కలియుగంలో శ్రీనివాసుని వివాహం చేయించిన వకుళమాల ఎవరు? పద్మావతీ శ్రీనివాసుల వివాహాన్ని లక్ష్మీదేవి చేయించడానికి కారణమేమిటి? మొదలైన ప్రశ్నలన్నిటికీ తార్కికమైన జవాబులతో కొత్త పద్ధతిలో దర్శకులు శ్రీ సి. ఎస్ రావు ఈ చిత్రాన్ని పౌరాణిక చిత్ర ప్రియులకు, తదితరులకుకూడా ఆసక్తికరమైన రీతిలో చిత్రీకరించారు.

పౌరాణిక చిత్రం స్థాయికి తగిన సంభాషణలను ఆంధ్ర సమకూర్చారు. ఎస్. రాజేశ్వరరావు బాణీలు కూర్చిన పద్యాలు, పాటలు సుశీల, మాధవపెద్ది, ఘంటసాల, రామకృష్ణ, ఎస్. రాజేశ్వరరావు ప్రభృతుల మధురమైన కంఠాలనుంచి వెలువడి, కర్ణపేయంగా వున్నాయి. పౌరాణిక చిత్రాలకు ఫొటోగ్రఫీలో సిద్ధహస్తుడైన డి. కె రాము వర్ణ ఛాయా చిత్రగ్రహణం కన్నుల పండువు వుంది

ఈ చిత్రంలో చెప్పుకోదగిన విశేషం కృష్ణుడుగా, విష్ణువుగా, రాముడుగా, శ్రీనివాసుడుగా రామకృష్ణ నటన. ఈ నాలుగు పాత్రలలోను ఆయన బాగా రాణించగలనని నిరూపించుకున్నాడు. బాలకృష్ణుడుగా దేవీ శ్రీదేవి ఉత్తమమైన నటనను ప్రదర్శించింది. కంసుడుగా ఎస్.వి. రంగారావు నటన ప్రేక్షక హృదయాలలో నాటుకుపోతుంది. నారదుడుగా చంద్రమోహన్, వసుదేవుడుగా శ్రీధర్, నందుడుగా గుమ్మడి, బలరాముడుగా ప్రభాకరరెడ్డి, దుక్కిటిగా శ్రీవిద్య తమ పాత్రోచితంగా నటించి ప్రేక్షకుల ప్రశంసలు పొందుతారు. యశోదగా జమున చూపిన నటన ప్రేక్షకుల సానుభూతి పొందగలదు. పద్మావతిగా మంజుల నటించింది

అన్ని రకాల అభిరుచులుగల ప్రేక్షకులను ఆకర్షించే ఈ చిత్రకర్మాత శ్రీ సి. హెచ్. ప్రకాశరావు, నవయుగ విడుదల.

—తుర్లపాటి

"పండంటి సంసారం" యూనిట్‌తో గోష్ఠి

నందినీ ఫిలిమ్స్ వారి "పండంటి సంసారం" విడుదల సందర్భంలో డిస్ట్రిబ్యూటర్స్ కుమారస్వామి పిక్చర్స్‌వారు విజయవాడలో ని ఆంధ్ర ఫిలిం వాణిజ్య మండలి హాలులో పత్రికా ప్రతినిధులు, రచయితలతో గోష్ఠి ఏర్పాటుచేశారు. ఈ గోష్ఠికి శ్రీమతి కోకా రత్నమాల అధ్యక్షత వహించారు

"పండంటి సంసారం"లోని విశేషాలను వివరించారు శ్రీయుతులు తుర్లపాటి కుటుంబరావు, రెంటాల గోపాలకృష్ణ, వినీనటి జమున, నిని డైరెక్టర్ సి. ఎస్. రావు, "పద్మశ్రీ" భానుమతి, డాక్టర్ పి. దక్షిణామూర్తి ప్రభృతులు ప్రసంగించారు. తొలుత శ్రీ పిళ్ళా సుబ్బారావు స్వాగతం చెప్పగా, కుమారస్వామి పిక్చర్స్ మేనేజర్ శ్రీ పి సుబ్బారావు వందన సమర్పణ చేశారు. ఈ గోష్ఠికి చిత్రకర్మాతలు శ్రీ సుబ్బిరెడ్డి, శ్రీ రామ సుబ్బయ్యలు కూడా హాజరైనారు.

రోటీ

ప్రపంచంలో ప్రతి ఒక్కరికి కావాలి రోటీ! ఏవరు ఏ రకంగా శ్రమించినా రోటీకోసమే! కాని ఈ చిత్రంలో రోటీ—మంగల్ జీవితానికే కావలసిన పరిణామిస్తుంది. బాల్యంలో రోటీ కోసం తల్లిని పోగొట్టుకుని, అదే రోటీ కోసం దేశద్రోహుల ముఠాలో చేరి ఆ రోటీ కోసమే విచిత్ర పరిస్థితులలో హంతకుడిగా మారిన మంగల్ తరి శిక్షను తప్పించుకొని పారిపోయి, అంధులైన ఇద్దరు దంపతులకు తోడుగా నిలిచి, తనకు మనసు నర్పించిన బిజిలీకి చేరువయే వరిస్థితులలో మంగల్ జీవితంలో పెనుతుపాను లేస్తుంది. దాని నుంచి మంగల్ ఎలా బయటపడింది ఆశీర్వాద్ పిక్చర్స్‌వారి "రోటీ" చిత్రంలో తెలుసుకోవాలి.

మంగల్‌గా రాజేష్‌ఖన్నా పాత్రపోషణ ఈ చిత్రంలో అవధులుదాటిందనే చెప్పుకోవచ్చు. ప్రతి ఒక్కరి మనసులో ఖన్నా నిలచిపోతాడు. చిత్రాల నుంచి మాసిపోతున్న ముంతాజ్ ఈ చిత్రంలో విశదీగా ఒక గమ్మత్తయిన పాత్రలో కనిపించి అలరిస్తుంది.

టెక్నికల్‌గా ఎంతో బాగున్న ఈ చిత్ర దర్శకుడు మన్ మోహన్ దేశాయ్. ఈ చిత్రంలో హేతుబద్ధమైనవి, కాని వినోదపెంటల్-భీకరమైనవి ఎన్నో చూస్తాం. ఏమైనా, చిత్రం మొత్తంమీద ఒక కొత్త తరహా కనిపించేలా దేశాయ్ ప్రయత్నించాడు.

లక్ష్మీ-ప్యారేలాల్ సంగీతంలో 'నాబ్ మెరెబుల్‌బుల్' పాట బాగుంది. క్లయిమాక్స్ చిత్రీకరణ ఎంతో బాగున్న ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరు తప్పక చూడవల్సిందే! విజయలక్ష్మీ ఫిలింస్ విడుదల.

కె.

చదువు సంస్కారం

వ్యక్తి సమాజంకోసం, సమాజం వ్యక్తి కోసం— అదే ఈ చిత్ర కథలో విధానం. నిర్మాత శ్రీ కె రాఘవ నిర్మించిన ఈ వర్ణచిత్రంలో గుమ్మడి, సత్యనారాయణ, రంగనాథ్, గిరిబాబు, గోకిన రామారావు కె. కె శర్మ, చిట్టిబాబు, శుభ, మహత, సునందాభార్గవి, ముంజుభార్గవి, గిరిజారాణి, జయవిజయ మున్నగు నటీనటులందరు నటించారు ఫిబ్రవరి 14 వ తేదీన విడుదలయ్యేందుకు సిద్ధ గావున్న ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, మాటలు, పాటలు, దర్శకత్వం: రాజశ్రీ నిర్వహించారు సంగీతం: రమేష్‌నాయుడు.

గెద్దనాపల్లిలో నాటకాల పోటీలు

గెద్దనాపల్లి, ఫిబ్రవరి 8— గెద్దనాపల్లిలో వసంత పద్మనాభి నాటక కళావరిషత్ నాటక పోటీలు మే నెల ఏప్రవ తేదీనుంచి 11 వ తేదీవరకు జరుగుతాయి

ఉత్తమ ప్రదర్శనకు 1000 రూపాయలు, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనకు 500 రూపాయలు, కన్సోలేషన్ బహుమతిగా 250 రూపాయలు, ఉత్తమ రచనకు 116 రూపాయలు, ద్వితీయ ఉత్తమ రచనకు 58 రూపాయలు, ఇంకా రోలింగ్ షీల్డులు విజేతలకు బహూకరిస్తారు. పోటీలో ప్రదర్శించిన ప్రతి నాటకానికి 210 రూపాయల నగదు అందజేస్తారు.

ఇతర వివరాలకు దరఖాస్తులకు వసంత అచ్యుతరామారావు, కార్యదర్శి, పద్మనాభ ఆర్ట్స్, గెద్దనాపల్లి, వయా కిన్నెరపూడి తూర్పు గోదావరి జిల్లా అనే చిరునామాకు వ్రాయాలని, దరఖాస్తులు, ఈనెల 28వ తేదీ వరకు స్వీకరిస్తారని శ్రీ వసంత పద్మనాభం (ఎం. ఎల్. ఎ) తెలియజేశారు

మార్చి 24 వినుకొండలో నాటక-నాటిక పోటీలు

వినుకొండ, ఫిబ్రవరి 8— వచ్చేనెల 24 వ తేదీ నుంచి 30 వ తేదీవరకు వినుకొండ తాలూకా ప్రదానాత్యపుండలి ఆధ్వర్యాన ఇక్కడ పద్మవిభూషణ్ గుర్రం జాషువా కళా ప్రాంగణంలో రాష్ట్రస్థాయిలో నాటిక, నాటక పోటీలు జరుగుతాయి.

ఈ పోటీలలో రాష్ట్రంలోని ప్రదానాత్య మండలి శాఖలలో సహా అభ్యుదయధారాలకల కొత్తాహిక నాటక సమాజాలు అన్నీ పాల్గొనవచ్చునని పోటీల నిర్వహణ కమిటీ కార్యదర్శి శ్రీ సంగాల కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు పోటీ విజేతలకు షీల్డులు బహూకరించడం జరుగుతుందని దుసుమలో ధరఖాస్తులు పంపడానికి నిర్దేశించిన గడువు ఈ నెల 28 అని అయన పేర్కొన్నారు.

వివరాలకు కార్యదర్శి కేరాఫ్ గ్రామ పంచాయతీ కార్యాలయం వినుకొండ గుంటూరు జిల్లా చిరునామాకు వ్రాయాలని సూచించారు.

ఆకాశవాణి

సోమవారం, ఫిబ్రవరి 10

విజయవాడ

ఉ॥ 6.05 దేశభక్తి గీతం, శివస్తుతి, 7.15 సంస్కృత పరిచయం (హైదరాబాద్ నుంచి), 7.30 భక్తి ఫిల్మ్ సంగీతం, 7.45 సంగీత శిక్షణ (దేశభక్తి గీతాలు), 8.20 పద్మలోరణం: బుటుంబ నియంత్రణ కార్యక్రమం (హైదరాబాద్‌నుంచి), మ॥ 11.45 ఉన్నత పాఠశాలలకు—కాళియ మర్దనం—నాటిక, రచన: లంకా అన్నపూర్ణ, 1.20 చిత్రతరంగిణి, 1.30 హరిప్రసాద్ చౌరసియా: వేణువు, సా॥ 5.30 ఎ. సునందా శాస్త్రి, 6.20 చిత్రతరంగిణి, 6.30 బాలవిహార్: గ్రామీణ పిల్లల కార్యక్రమం, 7.00 రసమాధురి, 7.15 కాయగూర వంటకంలో తెలుసుకోవలసిన మెలకువలు—ప్రసంగం, 7.45 యువవాణి, 9.15 తెలుగు ప్రసంగం—దేవాలయ శిల్పం: కె. సత్యనారాయణవర్మ, 9.45 రసమయి: తెలుగులో సాహిత్య కార్యక్రమం (హైదరాబాద్ నుంచి), 10.00 ఎ. సునందా శాస్త్రి

హైదరాబాద్—ఎ

ఉ॥ 6.10 భక్తిరంజని-సాంప్రదాయ గీతాలు, కృష్ణశాస్త్రి కీర్తనలు, 7.15 కిరాతార్జునీయం: కేశవపంతుల నరసింహశాస్త్రి, 7.30 సంగీత సుధ, 7.45 చిత్రసీమ, 8-25 ఎస్.ఎస్. శ్రీనివాసన్: వేణువు మ॥ 11.45 ఉన్నతపాఠశాలలకు(విజయవాడవల)12.05 సంగీతసుధ—టి.ఎన్. కృష్ణన్: వయొలిన్, 1.10 చిత్రసీమ, 1.30 దర్శకుల్లు శేషగిరిరావు, 2.10 ఉన్నత పాఠశాలలకు, సా॥ 5.30 విజయవాడవలె, 7.15 తక్కువ ఖర్చుతో పుష్టికర ఆహారం: ప్రసంగం, 7.45 మీరు కోరిన పాటలు, 8.15 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు, 9.15 ఆంధ్రప్రదేశ్‌లో చత్రపతి శివాజీ" ప్రసంగం: డి. సోమేశ్వర్ రావు, 10.00 దర్శకుల్లు శేషగిరిరావు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు : ప్రాజెక్టు వింగ్

ఆఫీసు ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. ఎస్ ఎస్ కెనాల్స్ సర్కిల్, పేకులపల్లి : ఖమ్మం పోస్టు

షార్టు టెండరు నోటీసు

నెం 8/SE(1)/74-75 తేదీ 30-1-75 యొక్క వివరాలు.

నెం. D/W/39/165 M తేదీ 30-1-75

దిగువ తెలియచర్చబడిన పనులకుగాను విడివిడిగా సీలువేసిన టెండర్లు రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుంచి సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్స్ సర్కిల్ వారిచే 20-2-75 తేదీ గం. 15.00ల వరకు పేకులపల్లిలో వారి కార్యాలయమునందు తీసుకోబడి తిరిగి అదేరోజు గం. 15.30లకు తెరువబడును.

క్రమ సంఖ్య	పని యొక్క పేరు	పనియొక్క సుమారు విలువ లక్షలలో	టెండరు రకము	ఎర్నెస్టుమనీ డిపాజిట్	టెండరు షెడ్యూలు ఖరీదు	పని పూర్తి చేయు కాలము	టెండరు అర్హత కొరకు కనీస టర్నోవర్
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
		రు.		రు.	రు.పై		
1.	కి.మీ 151 20(పై 03/7+428) వద్ద సింగిల్ లైన్ బ్రిడ్జి నిర్మించుట	1.75లక్షలు	L.S.	2,700/-	30.00 + 1.30 S. T.	6 నెలలు	క్లాసు III & అపైన
2.	మెయిన్ కెనాల్ కి. మీ 127.71 నుంచి కి.మీ 128.74 (పై 79/3 నుంచి 80/0) వరకు మిగిలిన ఎర్త్‌వర్క్ ఎక్సకావేషన్	0.80లక్షలు	L.S.	1 200/-	50.00 + 2.13 S. T.	2 నెలలు	క్లాసు III & అపైన
3.	మెయిన్ కెనాల్ పై 90/0 నుంచి 91/0 (కి మీ. 144.84 నుంచి 146.45) వరకు మిగిలిన ఎర్త్ వర్క్ ఎక్సకావేషన్	12 50లక్షలు	L.S.	18,900/-	50.00 + 2.13 S. T.	12 నెలలు	క్లాసు II & అపైన
4	19వ మేజరు కొరకు పై 102/3+000 వద్ద అఫ్‌టేక్ స్లూయిజ్ నిర్మించుట	2.50లక్షలు	L.S.	3,750/-	30.00 + 1.30 S. T.	6 నెలలు	క్లాసు III & అపైన
5.	యస్. యస్. యల్ యం. కెనాల్ యొక్క పై 01/0+186 వద్ద అండర్ టనల్ నిర్మించుట	9.00లక్షలు	L.S.	13,500/-	30.00 + 1.30 S. T.	12 నెలలు	క్లాసు II & అపైన

1. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌ల బ్రాంచీలలో, దేనిలోనైనా పే & అకౌంట్స్ ఆఫీసర్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు, పేకులపల్లి. (ఖమ్మం సమీపమున వారి పేర తీసుకున్న బ్యాంకు డ్రాఫ్టులో టెండరు డాక్యుమెంట్లు) సమర్పించుటకు దరఖాస్తులు 13-2-75 తేదీవరకు అంగీకరించబడును టెండరు డాక్యుమెంట్లు ఖరీదు ఇతరవారికి దరఖాస్తులు లేదా 13-2-75 తేదీ తర్వాత చేసు దరఖాస్తులు తిరస్కరించబడును. టెండరు డాక్యుమెంట్లు 15-2-1975 తేదీనుంచి 17-2-1975 తేదీవరకు కార్యాలయము పనిచేయు ఏ రోజునైనా కార్యాలయము పని గంటలలో లభించును.

టెండరు డాక్యుమెంట్లు స్వయంగా లేదా వారి అధికారయుత ఏజెంట్లద్వారా పొందవచ్చును. దరఖాస్తులలో ప్రత్యేకముగా కోరబడే టెండరు డాక్యుమెంట్లు పోస్టులో పంపబడవు. పోస్టుద్వారా టెండరు డాక్యుమెంట్లు పొందగోరువారు ప్రతిపనికి చెల్లించే టెండరు డాక్యుమెంట్ల ఖరీదుతో పాటు అదనంగా రు 5/- (అయిదు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. పోస్టుద్వారా పంపబడినప్పుడు టెండరు డాక్యుమెంట్లు పోయినను లేదా ఆలస్యంగా చేరినను సూపరింటెండింగ్ ఇంజనీర్. పి.డబ్ల్యు.డి. నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్. పేకులపల్లివారు బాధ్యత వహించరు.

2. ఎట్టి పరిస్థితులలోను టెండరు షెడ్యూళ్ళ ఖరీదు వాపసు ఇవ్వబడదు.

3. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనా లేదా అన్ని టెండరులను పాక్షికంగాను లేదా పూర్తిగాను తిరస్కరించే అధికారము సూపరింటెండింగ్ ఇంజనీర్. పి. డబ్ల్యు. డి నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్. పేకులపల్లివారు రిజర్వు చేసికొని వున్నారు.

4. టెండరుదార్లు ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ టెండరుతోపాటు దతపరచవలయును.

5. చీఫ్ ఇంజనీర్. పి డబ్ల్యు డి నాగార్జునసాగర్ కెనాల్సు వారితో రు 50,000/- లంపసమ్ సొమ్ము డిపాజిట్ చేసి మరియు నిర్ణీత ఫారములో అవసరమైన బాండ్ వ్రాసి ఇచ్చిన టెండరుదార్లు ఎర్నెస్టుమనీ డిపాజిట్ చెల్లింపులో ఇన్సెంటివ్ రేటు పొందెదరు. అగా పైన పేర్కొన్న ఎర్నెస్టుమనీ డిపాజిట్ సొమ్ములో 2/3 వంతు మాత్రమే చెల్లించవలసివుంటుంది.

ఎర్నెస్టుమనీ డిపాజిట్ పే & అకౌంట్స్ ఆఫీసరు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, పేకులపల్లి (ఖమ్మం సమీపమున) వారి పేర డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించాలి.

(సం) ఆర్. సత్యనారాయణమూర్తి,
A/c సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. యస్. యస్. కెనాల్స్ సర్కిల్. పేకులపల్లి.

పేకులపల్లి
30-1-1975

DB/W/39/166 M/30-1-75

సంతాన్ హాస్పిటల్

డా॥ కె. ఎస్. సయని

యం. ఎ. యం. యస్. (పంజాబ్)



దేశమంతటా వీరి సంతానాలను పాటించిన వేలాదిమంది దంపతులకు సంతానప్రాప్తి కలిగింది. శ్రీమతి పరీక్షించుటలో లేడీ డాక్టరు తంపాసయని మరియు నర్సులు వీరికి సహాయపడెదరు. మీ స్వంత నగరములో సమ్ములను సంప్రతించుట ద్వారా ఈ అవకాశాన్ని వినియోగించుకొనగలరు

హైదరాబాద్‌లో

కాయ శ్రీనివాసనిలయం, హబ్సిగూడ సికింద్రాబాద్, ఉప్పల్ రోడ్, సర్వే ఆఫ్ ఇండియా లేదా ఎస్.జి ఆర్.టి కాలనీకివెళ్లే మార్గములో బస్సురూట్లు: నెం.18 సికింద్రాబాద్ నుండి నెం. 02 కోఠీనుండి ఆర్.ఆర్. లాబ్స్

కార్యక్రమము :

28-1-75 నుంచి 10-2-75వరకు
10-3-75 నుంచి 21-3-75 వరకు.

నెల్లూరులో

ఇంటి నెం. 23/445, వహాబ్ పేట మద్రాసు బస్‌స్టాండ్, నెల్లూరు-1

25-2-75 నుంచి 6-3-75 వరకు.
5-4-75 నుంచి 10-4-75 వరకు.

విజయవాడలో

శ్రీ రాజరాజేశ్వరినిలయం, పోస్టాఫీసురోడ్ రామచంద్రనగర్, మేడిస్ నెల్లా శ్రీల కళాశాల ఎదుట, పటమట, విజయవాడ-8.

13-2-75 నుంచి 22-2-75 వరకు
24-3-75 నుంచి 1-4-75 వరకు

ఢిల్లీ (హెడ్ ఆఫీసు) లో

20-బి, ప్రహ్లాద్ మార్కెట్, కరోల్‌బాగ్ ఢిల్లీ-5. ఫోను: 565252

13-4-75 నుంచి 20-4-75 వరకు
27-6-75 నుంచి 8-7-75 వరకు

పనివేళలు: ఉ॥ గం. 10.00 ల నుంచి సా॥ గం. 4.00 ల వరకు

సంవత్సరి మంతటా అన్ని కేంద్రాలకు పర్యటన చేస్తారు.

PRAVIN INDIA



సుఖదాంపత్య జీవితం పొందండి !

భారత ప్రఖ్యాత డా. రాయ్ (Govt. Regd)

సెక్స్ స్పెషలిస్ట్‌తో సంప్రదించండి.

శుక్ల నష్టము, శీఘ్రస్కలనము, సుఖవ్యాధులు, నపుంసకత్వము, హస్తప్రయోగమువలన నరముల బలహీనతకు విదేశీ ఎలక్ట్రిక్ మెషిన్‌లోను, మందులతోను చికిత్స చేయబడును. సంప్రదించువేళలు : ఉ॥ 8 నుండి మ॥ 1 గం॥ వరకు, సా॥ గం॥ 4-00 నుండి రాత్రి గం॥ 9-30 వరకు.

రాయ్ మెడికల్ హాల్

గాంధీనగరం-అలంకార్ టాకీస్ ఎదుట - విజయవాడ-3 ఫోన్ : 74658

చిన్నసైజు, తక్కువ బరువు, ఏ ఇబ్బంది లేకుండా పుష్కలమైన నీరు



కిర్లోస్కర్ ఎల్.కె.ఎ. డీసిల్ పంపుసెట్టుయొక్క ముఖ్యమైన ఇతర వివరములు :

1) దీనిని సులభంగా బ్రాలిపై అమర్చి ఒక చోటు నుండి మరియొక చోటుకు తీసుకొని పోవచ్చును.
2) ఇది స్టార్టింగులో ఏ ఇబ్బంది పెట్టదు. ఒక సారి ప్రారంభించిన తరువాత, అవసరమైనంత కాలం నిరాటంకంగా పనిచేస్తుంది
3) ఇది చల్లని వాతావరణంలోనూ, వేడి వాతావరణంలోనూ ఏ ఇబ్బంది లేకుండా పనిచేస్తుంది.
4) ఇది గంటకు 75000 లీటర్ల నీటిని అందిస్తుంది.



కిర్లోస్కర్

ఎల్.కె.ఎ డీసిల్ పంపుసెట్టు

ఇతర వివరములకు మీకు దగ్గరలోని కిర్లోస్కర్ డీలరును సంప్రదించండి.

కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్స్ లి.

13, లక్ష్మణరావ్ కిర్లోస్కర్ రోడ్, కిర్కీ, పూనా-411 003.

(PRATIBHA 74 TEL)

PRAVIN INDIA

ప్రేమనగర్ శతదినోత్సవ వేడుకల ప్రత్యేక రీలు
అన్ని కేంద్రములలో చూపబడుతున్నది.

14—2—75 నుండి చీరాల – భవానీ థియేటర్ * తుని – చిత్రాజుటాకీస్
మండపేట-వాణిమహల్ * * రేపల్లె-లక్ష్మీపిక్చర్ ప్యాలెస్

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10.
Editor : Narla Venkateswara Rao.

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అభిమాన షోరూమ్ శ్రీ సిల్కో సూపర్ షోరూమ్ వారి సరికొత్త కానుక

గొప్ప తగ్గింపు ధరలు

నూపురముగా తక్కి రకరకాల్లపై అక్షయిమిల్లులవారు ప్రభుత్వమువారు నిర్ణయించిన ధరలపై శ్రీసిల్కో సూపర్ షోరూం మేనేజ్‌మెంట్‌వారు తగ్గించుటకు నిర్ణయించినారు కనుక

పండుగలకు | పెళ్ళిళ్ళకు | పట్టుబట్టలకు

అక్షయ శుభకార్యములకు యీ పండగ కానుకను జారవిడవకండి. నూతన డిజైన్లు వచ్చినవి. విరాళ కానరలిన రకములు ఎన్నికో చేసుకొనుటకు యిదే సువర్ణావకాశము. త్వరపడండి.

శ్రీ సిల్కో సూపర్ షోరూమ్ ఫోన్: 76912
బస్సెంట్ రోడ్ * విజయవాడ-2

దీర్ఘరోగులకు ఉత్తమసిద్ధవైద్యం

హస్తప్రయోగం, అంగము చిన్నదయి అవసర కాలమందు అసంతృప్తి, శుక్లస్కలనం, నపుంసకత్వం, వెర్రి, మూత్ర, మధుమేహ వ్యాధుల పోస్టు ద్వారా మందు వైద్యం చేయబడును. పరిణామం (బుద్ధి), మూత్రవ్యాధులు అసలే లేకుండా. రండి. డా॥ దేవర. ఫోన్: 551. హర్షాతి గుడివాడ. శాఖాలు: 9-డి. ఇవాజీస్ట్రీట్. మద్రాసు-17

తగ్గింపు! తగ్గింపు! తగ్గింపు!

10 పైసల నుండి 25 పైసల వరకు

మెట్లమీద పిల్లాగాని విజయవాడలో ప్రఖ్యాతిగాంచిన ప్రిన్స్ షోరూం వారి గొప్ప తగ్గింపు ధరలతో అమ్మకం ప్రారంభం!! జిపాక్ జాకెట్, కెటడ్ షిఫాన్, మిల్కీ యిసిల్, కూజిపుల్ యాయిల్, ఆఫ్ వాయిల్, గార్డన్, కైలాస్, అరవంజా కంబికాటన్, మల్కిపూర్, టెర్లిన్ ప్రింటెడ్, చీరలు, మాధవరంజనీ చీరలు, పాప్లిన్ ప్రింట్, రూబీ సారీ, మ్యాచింగ్‌లు, గుప్పట్లు, యిన్నాళ్ళ క్రొత్తరకములు విక్రయించబడుచున్నవి! వస్త్రదర్శనం!!

ప్రిన్స్ షోరూం 77801
బస్సెంట్ రోడ్. విజయవాడ.2.

చదువంటే నాకు ద్వేషం అని తెలిసికూడా గోపీని చదివించి, నా మీద కక్ష సాధిస్తున్నావా? మళ్ళీ పుస్తకం నా కంటబడిందో మీ ప్రాణాలు తీస్తాను

ఫిబ్రవరి 14 విడుదల!

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
చదువు-సంస్కారం
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: కె.రాఘవ
కథ, మాటలు, పాటలు: శ్రీశ్రీ
దర్శకత్వం: రాజశ్రీ
రమేష్‌నాయుడు, మధుసూదనరావు, బాలు, సిరివెన్నెల సీతారామశాస్త్రి, తారకరామ, మానస్, శ్రీతారకరామ

ఫిబ్రవరి 14 న అన్ని ముఖ్య కేంద్రములలో
ఉదయం ఆటలో విడుదల!

అగ్రశ్రేణి తారాగణం పాల్గొన్న సంచలన హిందీ చిత్రం!
దో రాహా రాధా
సంజయ్-బిందు
శత్రుఘ్ని సిన్హా
శశికపూర్-జితేంద్ర సినిమా

చోరీ చోరీ
ఈస్ట్‌మన్ కలర్



సంగీతం: శంకర్-జైకిషన్
శ్రీ తిరుమల ఎంటర్‌ప్రైజెస్ రిలీజ్

అన్ని ముఖ్య కేంద్రములలో
ఫిబ్రవరి 15
మ్యాట్నీతో విడుదల!

పెక్కు కేంద్రాలలో శతదినోత్సవములు జరుపుకున్న అసమాన చిత్రం!

సత్యచిత్ర సమర్పణ
తాసిల్దారుగారి అమ్మాయి
కె.ఎస్.ప్రకాశరావు
సత్యనారాయణ
సూర్యనారాయణ
లక్ష్మీ పిలింస్ రిలీజ్

అశేష ఆంధ్రప్రేక్షకులకు, కళాకారులకు, సాంకేతికనిపుణులకు, ఎగ్జిబిటర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు, అభిమాన సంఘాలకు మా హృదయపూర్వక అభినందనలు!

విజయవాడ: రాజకుమారి టాకీస్
విశాఖపట్నం: అలంకార్ థియేటర్
గుంటూరు: కృష్ణమహాల్
నెల్లూరు: కనకమహాల్



ఫణిమాధవీ కంబైన్స్
దొరబాబు
ఈస్ట్‌మన్ కలర్
100 వ రోజు

నటసామ్రాట్, పద్మశ్రీ
అక్కినేని నాగేశ్వరరావు
సత్యనారాయణ
రాజబాబు...గిరిబాబు
మంజుల
విజయశ్రీ...జోబిడేలి
మరియు చంద్రకళ

అతిథినటులు
జగ్గయ్య...గుమ్మడి
రామానాయుడు
సాక్షిరంగారావు
రావుగోపాలరావు

తాతినేని రామారావు
సెల్వరాజ్
జి.వి.సుబ్బారావు
హీరాలాల్
జె.వి.రాఘవులు
గొల్లపూడి...గోపి
ఆత్రేయ...దాశరథి
నారాయణరెడ్డి...గోపి
ఆంజనేయశాస్త్రి
మార్తాండ్, సత్యం
నరసింహారావు...రాము
ఈశ్వర్...బాపయ్య
వెంకటరత్నం

నిర్మాతలు: జె.సుబ్బారావు, జి.రాజేంద్రప్రసాద్

LAKSHMI
లక్ష్మీ పిలింస్

గుంటూరు జిల్లా: రత్నా పిక్చర్స్, చిత్రపురి జిల్లా: మనరంగ పిక్చర్స్, ప్రకాశం: మూడు టీడీస్, సైబాం: శ్రీ సుధా ఫిలింస్, విజయవాడ సెంట్రల్ ఏరియా: పాంథర్ ఎంటర్‌ప్రైజెస్ మద్రాసు

నైజాం రాష్ట్రములో నైజాం థియేటర్స్ సూపర్ రాజులు సంయుక్తంగా నైజాం థియేటర్స్ సూపర్ రాజులు సంయుక్తంగా నైజాం థియేటర్స్ సూపర్ రాజులు సంయుక్తంగా నైజాం థియేటర్స్ సూపర్ రాజులు